తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

వరంగల్ - ఆదిలాబాద్

హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్

మంగళవారం
28 అక్టోబర్ 2025

పేజీలు : 08



## వరంగల్ జిల్లా మద్యం టెండర్లకు డ్రా

- 57 వైన్ షాపులకు లైసెన్స్ దారుల ఎంపిక
- మద్యం టెండర్ల డ్రా ప్రారంభించిన అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

**వరంగల్ బ్యూరో, అక్టోబర్ 27 (జనం సాక్షి) :** వరంగల్ నాని గార్డెన్స్‌లో సోమవారం ఏ 4 మద్యం దుకాణాల లైసెన్స్ దారుల ఎంపిక (2025-2027) కార్యక్రమం డ్రా పద్ధతి ద్వారా సోమవారం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి డ్రా ప్రక్రియను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, ఇతర సంబంధిత అధికారులు, అభ్యర్థులు పాల్గొన్నారు. డ్రా కార్యక్రమం పూర్తిగా పారదర్శకతతో, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. మొత్తం దరఖాస్తులు 1958 రాగా ఎంపికైన 57 లైసెన్స్ దారులకు తగిన సూచనలు చేయడం జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాలు, ఎక్సైజ్ శాఖ నిబంధనల ప్రకారం డ్రా పద్ధతి నిర్వహించబడిందని అన్నారు. పూర్తిగా పారదర్శకంగా లైసెన్స్ దారుల ఎంపిక జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి అరుణ్ కుమార్, సహాయ ఎక్సైజ్ ప్రొహిబిషన్ అధికారి మురళీధర్, సిఐ రమేష్ చంద్ర, లైసెన్స్ దరఖాస్తుదారులు పాల్గొన్నారు.




## 57 మద్యం దుకాణాలకు ముగిసిన లక్కీడ్రా

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల పరిధిలో ఉన్న 57 మద్యం దుకాణాలకు సోమవారం లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆధ్వర్యంలో 2025-27 సంవత్సరాలకు గాను మద్యం దుకాణాల ఎంపిక ప్రక్రియను జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ లో లాటరీ పద్ధతిలో నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు మొత్తం 59 మద్యం దుకాణాల ఎంపికకు ధరఖాస్తులు రాగా, అందులో 57 దుకాణాలకు ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా వీడియో గ్రఫీ మధ్య విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ములుగు జిల్లాలోని గెజిట్ నంబర్ 49 చల్వాయి గ్రామం, గెజిట్ నంబర్ 50 గోవిందరావుపేట మద్యం దుకాణాలకు ప్రోహిబిషన్, ఎక్సైజ్ కమీషనర్ ఉత్తర్వులు మేరకు లక్కీ డ్రా తీయడం నిలిపి వేశామని, తదుపరి ఉత్తర్వులు వచ్చేంతవరకు వాయిదా వేయడం జరిగిందని ఆయన తెలిపారు. అత్యధికంగా 77 దరఖాస్తులు మిగతా 10లో..

## ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ



**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 27 (జనంసాక్షి) :** హనుమకొండ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై అందించిన వినతులను త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవిస్తూ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లకు వినతులను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి వినతులను స్వీకరిస్తూ సమస్యలపై వెంటనే పరిష్కార చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. మిగతా 10లో..

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

- పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలి
- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య



**మంచిర్యాల ప్రతినిధి, అక్టోబర్ 27, (జనంసాక్షి) :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య అన్నారు. సోమవారం మంచిర్యాల జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన జె. బాలక్క, ఎస్.సి. కాలానికి చెందిన ఎన్. లక్ష్మి, భూపెల్లి లావణ్య లు తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ వేరువేరుగా అర్జీలు సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన భూపతి జగన్ మోహన్ తన తండ్రి పేరిట గల భూమిని ఆయన మరణించినందున తన పేరిట పట్టా మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని హమాలివాడ, సూర్యనగర్ కాలనీ వాసులు గత కొద్ది రోజులుగా తమ కాలనీకి నల్లా నీరు రావడం లేదని, నీటిని అందించాలని, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల మండలం వేంపల్లి గ్రామానికి చెందిన రాయిలి సత్యం తాను తన భూమి హద్దుగా కొలత కొరకు దరఖాస్తు చేసుకున్నానని, సర్వే చేయించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కాసిపేట మండలం ధర్మారావుపేట గ్రామానికి చెందిన నేతుల సత్తయ్య తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి రైతు ఉత్పత్తిదారుల కంపెనీ ప్రతినిధులు తమ దరఖాస్తులో సేంద్రీయ ఉత్పత్తుల అవుట్ లెట్ కొరకు స్థలం కేటాయించాలని కోరారు. నెన్నెల మండలం నందులపల్లి గ్రామానికి చెందిన ఇందూరి కిష్టయ్య తన కుమారుడు తన భూములు లాక్కొని ఇంటి నుంచి బయటకు వెళ్లగొట్టాడని, తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.



## పారదర్శకంగా లక్కీడ్రా

- మద్యం దుకాణాల కేటాయింపుకు లక్కీడ్రా నిర్వహణ
- జిల్లా కలెక్టర్ రాజార్షి షా

**ఆదిలాబాద్ ప్రతినిధి (జనంసాక్షి) :** జిల్లాలో మద్యం దుకాణాల కేటాయింపునకు సంబంధించిన లాటరీ ప్రక్రియను సోమవారం స్థానిక రత్న గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ రాజార్షి షా పారదర్శకంగా నిర్వహించారు. ఈ లక్కీ డ్రా కార్యక్రమంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ కే. రఘు రామ్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, మద్యం దుకాణాల దరఖాస్తుదారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎక్సైజ్ పాలసీ (2025-2027) ప్రకారం మొత్తం 40 మద్యం షాపుల కేటాయింపులో, 34 షాపులు లక్కీ డ్రా ద్వారా కేటాయించబడ్డాయి. 10 కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన షాపులకు డ్రా నిర్వహించకుండ, వాటి కోసం మళ్లీ రీ-టెండర్ నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి షాపుకు సంబంధించిన దరఖాస్తుల ఆధారంగా టోకెన్ నంబర్లు కేటాయించి, దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ స్వయంగా లక్కీ డ్రా నిర్వహించారు. డ్రా ప్రారంభం నుంచి ముగింపు వరకు మొత్తం ప్రక్రియను ఫోటో, వీడియో రికార్డింగ్ చేయడం ద్వారా పూర్తి పారదర్శకతతో నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా సాగేందుకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భద్రతా పరమైన దృష్ట్యా భారీ పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. లక్కీ డ్రాలో ఎంపికైన వారికి లైసెన్స్ ఫీజు చెల్లింపునకు అవసరమైన సదుపాయాలను వేదికపైనే కల్పించారు. కార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ అధికారులు, సిబ్బంది, దరఖాస్తుదారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముధోల్ నూతన ఎంపీడివోగా లవకుమార్



**ముధోల్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** మండల కేంద్రమైన ముధోల్‌లో ని మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఎంపీడీవోగా లవ కుమార్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో ఎంపీడీవోగా ఎంపికయ్యారు. ఇంచార్జ్ ఎంపీడీ వోగా శివకుమార్ విధులు నిర్వర్తించారు. ఆయన స్థానంలో ఎంపీడీ వోగా లవకుమార్ పదవీ బాధ్యతలు చేపట్టారు. ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించడంతో కాంగ్రెస్ నాయకులు శాలువతో ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల గంగా రెడ్డి, సీనియర్ నాయకులు ప్రేమ నాథ్ రెడ్డి, కిషన్ పటేల్, రావుల శ్రీనివాస్, ఎం.ఎ అజీజ్, దిగంబర్, ఎస్.కె నజీమ్, కార్యాలయ సిబ్బంది, పాల్గొన్నారు.

## భార్యాభర్తలను వరించిన వైన్ షాపులు



**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** వరంగల్ జిల్లా రూరల్ పరిధి లోని మద్యం టెండర్ల డ్రా కార్యక్రమం సోమవారం వరంగల్ తూర్పు నియో జకవర్గం లోని అండర్ రైల్వే గేట్ నాని గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయం 11 గంటలకు మద్యం టెండర్ల డ్రాను ప్రారంభించగా నర్సంపేట నగర ప్రాంతానికి చెందిన గంప సాం బలక్ష్మి, గంప రాజేశ్వర్ గౌడ్ ఇద్దరు భార్యాభర్తలకు 5నెంబరు, 38వ నెం బర్కు చెందిన రెండు వైన్ షాపులు డ్రా ద్వారా వచ్చాయి. దీంతో ఒకే ఇంటి కి రెండు వైన్ షాపులు రావడంతో వారు సంతోషాన్ని పంచుకున్నారు. అ యితే వారు 18 వైన్ షాపులకు టెండర్లు వేయగా రెండు వైన్ షాపులు వచ్చాయని తెలిపారు.

## రాయితీ వ్యవసాయ పనిముట్ల కోసం దరఖాస్తు చేసుకోండి

### వేణు యాదవ్



**గంగారం అక్టోబర్ 27 (జనంసాక్షి):** గంగారం మండలంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం (ఎస్ఎంఎమ్)లో భాగంగా వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వేణు యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో, బ్యాటరీ స్ప్రేయర్స్, పవర్ స్ప్రేయర్స్ , రోటావేటర్, స్ట్రా బేలర్, కేజు వీల్స్, పవర్ టిల్లర్స్, బండ్ ఫార్మర్, సీడ్‌కం ఫెర్టిలైజర్ డ్రిల్, బ్రష్ కట్టర్ లాంటి వ్యవసాయ పనిముట్లు చిన్న, సన్నకారు, ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులకు 50శాతం, ఇతరులకు 40శాతం రాయితీ పై అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అవసరం ఉన్న రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులకు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ట్రాక్టర్ తో నడిచే పని ముట్లకి ట్రాక్టర్ ఆర్.సి., దరఖాస్తు ఫారంతో వ్యవసాయ విస్తరణ అధికా రులకు ఇవ్వాలని సూచించారు. గతంలోలబ్ధి పొందని రైతులకు ప్రాధాన్యత ఇస్తారన్నారు అని తెలిపారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు రితిక



**పరకాల, అక్టోబర్ 27 (జనంసాక్షి):** రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ కరాటే పోటీల కు పరకాల పట్టణానికి చెందిన పోచంపల్లి రితిక ఎంపిక అయినట్లు క్రియే టివ్ కరాటే డూ వ్యవస్థాపకులు మాడ సంపత్ పేర్కొన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపికల్లో రితిక ప్రతిభ చూపినట్లు తెలిపారు. అండర్ 19 56కిలోల విభాగంలో రితిక ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపిక అయిందన్నారు. డిసెంబర్ నెలలో జరగనున్న రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహించనున్నట్లు పేర్కొన్నారు. కాగా రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికైన రితికను మాస్టర్ పాపయ్యతో పాటు పలువురు అభినందించారు.

# శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు తరలి రావాలి

- **2 కోట్ల నిధుల కేటాయింపుతో జాతర అన్ని విధాల అభివృద్ధి**
- **జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరనలో ఎమ్మెల్యే గండ్ర**



**రేగొండ అక్టోబర్ 27 (జనంసాక్షి):** మండలంలోని తిరుమలగిరి గ్రామ శివారులో వచ్చే నెల 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు శ్రీ బుగులోని వెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవములు - 2025 జరుగనుండగా గోడ పత్రికను సోమవారం ఉదయం గణపురం మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రెండో తిరుపతిగా పేరుగాంచిన బుగులోని వెంకటేశ్వరస్వామి వారి జాతర కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను చేస్తున్నట్లు తెలిపారు. భక్తి, సేవ, సాంస్కృతిక పరంపరలను ప్రతిబింబించే ఈ జాతర ప్రజల ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జాతర ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జాతర బ్రహ్మోత్స వాలు ప్రజల ఆధ్యాత్మిక అభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. భక్తుల సౌకర్యార్థం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ఇప్పటికే రూ.200 లక్షల నిధులు కేటాయించినట్లు, అట్టి అన్ని పనులు పూర్తి కావస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో ఈఓ బిళ్ళ శ్రీనివాస్, చైర్మన్ గంగుల రమణారెడ్డి, డైరెక్టర్లు మునగాల పాపారావు, గుండ్ల శంకర్, గంగాధరి తిరుపతి, మామిడాల శీర్ష సందీప్, గట్టు శ్రీనివాస్, మాసు రాజు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మల విజేందర్, కట్ల మధుసుదన్ రెడ్డి, ఆకుతోట తిరుపతి, చిగురు మామిడి కుమార స్వామి, కాశెట్టి రాజయ్య, ముచ్చిక రాజు, కుమార్, అర్చకులు కూర్మచలం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- **ఎస్.ఎఫ్.ఐ మహబుబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు**
- **తొర్రూర్ మండల కేంద్రములో 5వ ఎస్.ఎఫ్.ఐ తొర్రూర్ మండల మహాసభ**
- **విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వ విఫలం**



**తొర్రూరు, అక్టోబర్ 27 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి పట్ల మధు డిమాండ్ చేశారు.. సోమవారం తొర్రూర్ మండల కేంద్రంలో జరిగిన ఎస్ఎఫ్ఐ 5వ మండల మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు.. కాంగ్రెస్ ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల సమస్యల పెడచెవిన పెట్టడం లేదని విమర్శించారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు విద్యారంగానికి విద్యాశాఖ మంత్రి లేరని విమర్శించారు తొర్రూరు మండల కేంద్రంలో ఉన్న విద్యారంగ సమస్యలపై ఎస్ఎఫ్ఐ సంఘం 46 గాని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వ హ్యాంలో నూతన మెనూ తెచ్చిన ఏ సంక్షేమ హాస్టల్లో సరిగామలు కావడం లేదని విమర్శించారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 7600 కోట్ల స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా నాయకులు ఎండి అమీర్ చోడూరు మండల నాయకులు మహేష్, బన్నీ ,శృతి ,సందీప్ ,ప్రవీణ్ వినయ్, పాల్గొన్నారు.

## సింగరేణిలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు ప్రారంభం

**భూపాలపల్లి అక్టోబర్ 27 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2025 ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ ముఖ్యఅతిథిగా ఏనుగు రాజేశ్వర్ రెడ్డి , విశిష్టఅతిథిగా జనరల్ మేనేజర్ ప్రాజెక్ట్, ప్లానింగ్ సాయిబాబు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు 2025 కరపత్రాన్ని చదివి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. అధికారులు, ఉద్యోగులు అందరూ కలిసి అవినీతి రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జియం మాట్లాడుతూ... అవినీతి అనేది సంస్థ ఎదుగుదలకు ప్రధాన అడ్డంకి అని, ప్రతి ఉద్యోగి తన బాధ్యతలను నిజాయితీతో నిర్వర్తించడం ద్వారా మంచి పరిపాలన సాధ్యమవుతుందని అన్నారు. పారదర్శకత, సమర్ధత, ధర్మబద్ధత వంటి విలువలను వృత్తి జీవితంలో పాటించడమే విజిలెన్స్ లక్ష్యమని అన్నారు. జియం ప్రాజెక్ట్, ప్లానింగ్ సాయిబాబు మాట్లాడుతూ, 'విజిలెన్స్ వారోత్సవాలు కేవలం ఒక వారపు కార్యక్రమం కాకుండా, మన రోజువారీ విధుల్లో ప్రవర్తనా ప్రమాణాలు పాటించడానికి ఒక గుర్తు" అని పేర్కొన్నారు. ప్రతి స్థాయి ఉద్యోగి తన పని విధానంలో న్యాయబద్ధతకు ప్రాధాన్యం ఇస్తే అవినీతి దానంతట అదే తగ్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు కవీంద్ర, ఎర్రన్న, ఎస్ జోతి, రవీందర్, పి.రాజేశ్వర్ ,నాయకులు మోటపలుకుల రమేశ్ , హుస్సేన్, ఉద్యోగులు పాల్గొన్నారు.



## జిఎం కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రతిజ్ఞ కార్యక్రమం



శ్రీరాంపూర్(జనంసాక్షి): ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలో ఇంచార్జ్ జిఎం కుర్మ రాజేందర్ విజిలెన్స్ అవగాహన వారోత్సవాల ప్రతిజ్ఞ కార్యక్రమం ఉద్యోగులతో కలిసి సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిఎం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం విజిలెన్స్ వారోత్సవాలను జరుపుకోవడం జర్గుతుందని,అవినీతి రహిత భారతదేశం అభివృద్ధి చెందిన దేశం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని తద్వారా సంస్థ,దేశ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. 2025 సంవత్సర నినాదం విజిలెన్స్ మన అందరి ఉమ్మడి బాధ్యత అని,ప్రతి ఉద్యోగి నిజాయితీగా పని చేయడం ద్వారా సంస్థ ప్రతిష్ట పెరుగుతుందని,ఉద్యోగులు అందరు కలసి ముందుకు సాగితే అవినీతి లేని సింగరేణిని సాధించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం సత్యనారాయణ,గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా ,అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కే వెంకటేశ్వర్ రెడ్డి,ఏజిఎం ఫైనాన్స్ బీభత్సా,డిజిఎంలు ఎస్ అనిల్ కుమార్, రాజన్న,ఆనంద్ కుమార్,హరి నారాయణ,ఎస్ ఇ పర్చేజ్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మంత్రులున్నా అభివృద్ధి శూన్యం

**వాజేడు అక్టోబర్ 27,(జనంసాక్షి):** ముగ్గురు మంత్రులు ఉన్న గాని ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి శూన్యం అని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెనుమొల్లు రామకృష్ణారెడ్డి అన్నారు.వాజేడు నుండి భద్రాచలం వరకు రహదారులు నిర్మించాలంటూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని మురుమూరు గ్రామపంచాయతీ లో జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు వాజేడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెనుమల్ల రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో వాజేడు నుండి భద్రాచలం వెళ్లేందుకు రెండు మూడు గంటల సమయం పట్టేదని, అలాంటిది ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో భద్రాచలం వెళ్లాలంటే ఆరు ఏడు గంటలు సమయం పట్టే దుస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు.బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ లో చేరుతానని చెప్పి నేటికీ తట్ట మట్టి కూడా వేయకుండా తన అభివృద్ధిపై దృష్టి పెట్టాడని ఆయన విమర్శించారు.తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఉన్న ఆ పార్టీ పెద్దలకు ఖాతాదారుగా పనిచేస్తున్నారు తప్ప తెలంగాణ ప్రజలకు ఆయన చేసిన మేలు ఏముందని మండిపడ్డారు.వాజేడు నుండి భద్రాచలం



వరకు రహదారులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం తరఫున మరిన్ని ఉద్యమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం, ప్రజల ఇబ్బందుల కోసం ప్రశ్నిస్తే పోలీసులను పెట్టి ఈడ్చుకు వెళతారా, సీఎం డౌన్ డౌన్, సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 30న రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి

**పరకాల, అక్టోబర్ 27 (జనంసాక్షి):** ఈనెల 30న రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బందును విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పోర్చు కళ్యాణ్ పిలుపునిచ్చారు. సోమవారం రోజునపట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ ,పీజీ కళాశాల యాజమాన్యాలను కలిసి బంద్కు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా కళ్యాణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు దొంగ హామీలు ఇచ్చి గద్దనెక్కారు అన్నారు. గత మూడు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో 8,150 కోట్ల దాకా స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉన్నాయని, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో చదివే విద్యార్థులకు సర్టిఫికెట్స్ తీసుకుందామంటే ప్రభుత్వం నుండి డబ్బులు రాలేదని విద్యా సంస్థల యజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. గత నెల రోజుల క్రితం తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రైవేటు డిగ్రీ,పిజి , ఇంజనీరింగ్ కళాశాలలు రాష్ట్రంలో బందుకు పిలుపునిస్తే రాష్ట్ర ప్రభుత్వం వారితో చర్చలు జరిపి ,1200 కోట్ల రూపాయలను రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి ఒక్క రూపాయి కూడా విడుదల చేయకుండా మోసం చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న విద్య రంగ సమస్యల పై,పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్స్ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ



రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రైవేటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు పీజీ, ఇంజనీరింగ్ కళాశాలలు యూనివర్సిటీలు బందుకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు.బందులో విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు మడికొండ ప్రశాంత్ పట్టణ అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

- ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**పరకాల, అక్టోబర్ 27 (జనంసాక్షి):** పరకాల పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని పలు వార్డుల లో అధికారులు, స్థానికులతో కలిసి సైడ్ డ్రైనేజ్, పారిశుద్ధ్య,రోడ్డు నిర్మాణ పనులను పరకాల శాసన



సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల పట్టణం ముంపుకు గురి కాకుండా ప్రణాళికాబద్ధంగా అంచలవారిగా నగరాన్ని తలపించేలా సుందరీ కరణ చేసి అభివృద్ధి చేస్తానని అందుకు ప్రజల సహకారం అవసరమని అన్నారు.టియుఎఫ్ఐడిసి నిధుల ద్వారా చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనులను త్వరితగతన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. గతంలో వచ్చిన నిధులు సక్రమంగా ఉపయోగించుకోకపోవడం వల్ల నిరుపయోగం అయ్యాయని తెలిపారు.గత ప్రభుత్వ పాలకులు వర్షపు నీరు పారుదల డ్రైనేజీ వ్యవ స్థను అభివృద్ధి చేయకుండా నిధులను దుర్వినియోగం చేశారని ఆరోపించారు.తను ఎమ్మెల్యే అయిన తర్వాత ఒక ప్రత్యేకమైన డిపిఆర్ వ్యవస్థతో డ్రైనేజీ రోడ్లు తాగునీటి వ్యవస్థను వచ్చే 40 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టామ న్నారు. పూర్తిస్థాయిలో ఉపయోగి స్తున్నామన్నారు.పరకాల పట్టణాన్ని ఆరు జోన్లుగా విభజించి జనన ఆధారంగా వచ్చిన నిధులను పూర్తిస్థాయిలో ఉపయోగిస్తున్నామన్నారు.3,4,6 జోన్లో మొదటి ఫేజ్ లో,1,2,5 జోన్లు 2 ఫేస్‌లో అభివృద్ధి చేస్తామన్నారు. పరకాలను విద్యా కేంద్రం గా అభివృద్ధి చేస్తామని, ఇందులో భాగంగానే యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, టాస్క్, ఇండోర్ స్టేడియం అభివృద్ధి, స్విమ్మింగ్ పూల్, ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## శభరిమలకు అయ్యప్ప భక్తుడి మహా పాదయాత్ర

**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** శ్రీరాంపూర్ కాలనీకి చెందిన అయ్యప్ప భక్తుడు బోడ రామకృష్ణ అయ్యప్ప మాల ధరించి కాలనీ ద్వారా శ్రీ భక్తాంజనేయ ఆలయం నుండి సోమవారం మహా పాదయాత్రతో శభరిమలకు వెలుతున్న యాత్రను అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ(ఏబీఏపీ) శ్రీరాంపూర్ అధ్యక్షుడు బొడ్డు లక్ష్మణ్,రాష్ట్ర మీడియా ఇంచార్జి బాస్కరి రాజేశం ప్రారంభించారు.మహా పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప భక్తుడు రామకృష్ణను శ్రీరాంపూర్ కాలనీ అయ్యప్ప సేవా సన్నిదానం గురుస్వాములు శాలువాలతో ఘణంగా సన్మానించి సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతు 1400 కిలోమీటర్ల దూరంలోని శభరిమలకు పాదయాత్ర చేయనున్నారని చెప్పారు.పంబా నదికి చేరి శభరిమల అయ్యప్ప స్వామిని 45వ రోజు అయ్యప్ప స్వామిని ధర్శించుకుంటారని,పాదయాత్ర చేస్తున్న భక్తులకు భగవంతుడు ఆరోగ్యం,శక్తి కల్పించి అయ్యప్ప స్వామి సన్నిదానంకు చేరుకునేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వనమాల సత్యనారాయణ,దాసరి నవీణ్, జక్కెన రమేష్,బోడ రాజేష్, గంగాధర్,కేతిరెడ్డి భరత్ రెడ్డి, కొండి రజినీకాంత్,ఎగ్గడి వినోద్కుమార్,కుటుంబ సబ్యులు పాల్గొన్నారు.



## అడెల్లి పోచమ్మ నూతన విగ్రహ ప్రతిష్టాపన

**సారంగాపూర్, అక్టోబర్ 28 (జనంసాక్షి):** నిర్మల్ జిల్లాలోని సారంగా పూర్ మండలంలో ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అడెల్లి పోచమ్మ తల్లి దేవాల యం లో నూతన విగ్రహ ప్రతిష్టాపన , కొత్త ఆలయ ప్రారంభోత్సవం 2025 నవంబర్ 7వ తేదీ, శుక్రవారం నాడు జరగనుంది. ఈ సందర్భంగా భక్తులందరూ పాల్గొని తల్లి ఆశీస్సులు పొందాలని అడెల్లి పోచ మ్మ దేవస్థాన కమిటీ పిలుపునిచ్చింది.



మాలధారణ చేసుకునే భక్తులు అక్టోబర్ 28 మంగళవారం నుండి నవంబర్ 7 శుక్రవారం వరకు మాల వేసుకోవచ్చని కమిటీ తెలిపింది. దేవస్థానం అభివృద్ధి, మహోత్స వ ఏర్పాట్లు, భక్తుల సౌకర్యం కోసం కమిటీ సభ్యులు తగిన చర్యలు తీసుకుంటున్నారని దేవస్థాన కమిటీ ఛైర్మన్ సింగం బోజ గౌడ్ మరియు ఆలయ ఈఓ భూమయ్య తెలిపారు. అడెల్లి పోచమ్మ దేవస్థానం ఆధ్వ ర్యంలో జరుగనున్న ఈ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ ంను ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా వైభవంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయి. భక్తులు మాలధారణతో తల్లి సేవలో పాల్గొని భక్తి భావంతో ఆలయ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## నూతన ఎంపిడిఓకు సన్మానం



**మల్హర్, అక్టోబర్ 27 (జనంసాక్షి):** మండలానికి నూతనంగా వచ్చిన మండల ప్రజాపరిషత్ అధికారి క్రాంతి కుమార్ ను సూపరిండెంట్ మూర్తి ఆధ్వర్యంలో ఆఫీస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా శాలువా తో సన్మానించారు. అనంతరం ఎంపిడిఓ క్రాంతి కుమార్ మాట్లాడుచూ అందరం కలసి మండలాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమం లో తాడిచర్ల పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి, భాస్కర్, సూపరిండెంట్ మూర్తి, ఎంపీఓ విక్రమ్, సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం




**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భం గా స్టేషన్ ఘన్పూర్ పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలోని మాగార్డెన్లో రక్తదానశిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ జి వేణు మాట్లాడుతూ రక్తదానం చేయడం ద్వారా మరొకరి ప్రాణాలు నిలబెట్టి న వారమవుతామని అన్నారు.యువత రక్తదానం చేసి ప్రాణం దాతలు గా నిలువాలన్నారు. ఈ రక్తదానం శిబిరంలో వివిధ గ్రామా ల నుంచి రక్తదానంలో పాల్గొ న్నారు. ఈ రక్తదానం ద్వారా 125 యూనిట్ల రక్తాన్ని బ్లడ్ డొనేషన్ క్యాంపుకు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐలు జి వేణు, ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ లు వినయ్ కుమార్, రమేష్, నవీన్ కుమార్, పిట్ట రాజేష్, మనీషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన మాజీ సర్పంచ్ బానోత్ రూప్లా నాయక్

**స్టేషన్ ఘన్ పూర్, అక్టోబర్ 27 (జనంసాక్షి) :** పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భం గా స్టేషన్ ఘన్పూర్ పోలీస్ సబ్ డివిజన్ ఆధ్వ ర్యంలో పట్టణ కేంద్రంలోని మాగార్డెన్లో రక్తదానశిబిరం ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్, జిల్లా నాయకులు మండల నాయకుడు బానోత్ రూప్లా నాయక్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ ఘన్పూర్ సీఐ జి వేణు, రఘునాథ్ పెల్లి సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, చిల్పుర్ ఎస్ఐ నవీన్ చెతుల మీదుగా ప్రశాంశ పత్రం అందుకున్నారు.


## టీబి వ్యాధిని ముందస్తుగా గుర్తించాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 27 (జనంసాక్షి):** ముందస్తు టిబి నిర్ధారణ పరీక్షల శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యం శాఖ అధికారి డా.రవి రాథోడ్ మాట్లాడుతూ టిబి వ్యాధిని అరికట్టడంలో భాగంగా 2025 వరకు టిబి రహిత జిల్లాగా నిర్మాణం చేయటం కోసం అందరూ కలిసి పని చేయా లని సూచించారు. టీబీ మందులు వాడుతున్న కుటుంబ సభ్యులకు ఇగ్రా పరీక్ష చేయడం ద్వారా ముందస్తు టీబీని గుర్తించి టీబీ ఇన్ఫెక్షన్ ఉన్నవారికి మందులు అందించాలని సూచించారు.తద్వారా టీబీ ని తొందరగా అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబి ప్రోగ్రామ్ అధికారి డా.విజయ్ కుమార్ ల్యాబ్ టెక్నీషన్స్, నర్సింగ్ ఆఫీసర్స్ టీబీ వ్యాధి ముఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగూర్ల



**నడికూడ, అక్టోబర్ 27 (జనంసాక్షి):** హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ధర్మారం గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుల జిల్లా అధ్యక్షుడు సందెల సునీల్ కుమార్ కుమారుడు సాయికిరణ్ సాగరికల వివాహానికి సోమవారం రోజున తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన వరికెల సునీత రాజుల కుమార్తె నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను దీవించారు. ఈ కార్యక్రమంలో ఆరే సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శివాజీ రైతు సంఘం అధ్యక్షుడు హింగే భాస్కర్, బిఆర్ఎస్ నాయకులు సంతోష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వరికె ల కిషన్ రావు, భాస్కర్, ధర్మారావు, దేవా రావు, సు రావు బాబురావు, స్వామి, విజయ్, రవీందర్ పాల్గొన్నారు.

## నూతన భవనంలోకి సెక్షన్ ఆఫీస్



**బెల్లంపల్లి, అక్టోబర్ 27, (జనంసాక్షి):** బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం జన్కపూర్ లోని ఎన్పిడిసిఎల్ సెక్షన్ కార్యాలయం బిమిని మండల కేంద్రం లోని నూతనంగా నిర్మించిన కార్యాలయంలోకి మార్చబడినదని ఏఈ రాజనర్సు తెలిపారు. వినియోగదారులు ఈవిషయాన్ని గమనించాలని కోరారు. జన్కపూర్ లో నిర్వహించే విద్యుత్ పనులు సోమవారం నుంచి బిమిని మండల కేంద్రంలో నిర్వహించబడుతాయని తెలిపారు. విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే బిమిని మండల కేంద్రంలోని కార్యాలయంలో సంప్రదిం చాలన్నారు. ఆయన వెంట లైన్ ఇన్స్పెక్టర్ సలాది రమేష్, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

## ఇంటర్ విద్యార్థినికి పుస్తకాలు పంపిణీ



**ఖానాపూర్ అక్టోబర్ 27 (జనంసాక్షి):** ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువు తున్న విద్యార్థినికి జూనియర్ లెక్చరర్ రవీందర్ సొంత డబ్బులు వెచ్చించి పుస్తకాలను అందజేశారు. సోమవారం ప్రిన్సిపల్ ఆనందం ఆధ్వర్యంలో పుస్తకాలను అందించిన సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడారు. నిరుపేద విద్యార్థులకు ప్రోత్సాహంగా నిలుస్తున్న అధ్యాపకులకు ఆయన అభినం దనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు శ్రీదేవి, సరిత, అబ్దుల్ హమీద్ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## జయశంకర్ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుదాం

### మిషన్ పరివర్తన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్



**చిట్యాల, అక్టోబర్ 27 (జనంసాక్షి):** జయశంకర్ జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చుదామని మిషన్ పరివర్తన్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ ప్రసాద్ అన్నారు. జిల్లా సంక్షేమాధికారి జి.మల్లేశ్వరి ఆదేశాలతో మిషన్ పరివర్తన్ లో భాగంగా జిల్లా వ్యాప్తంగా మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఏర్పాటు చేస్తున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రంలోని తిరుపలపూర్ పాఠశాలలోని టీచర్స్, ఐసిడిఎస్ సూపర్ వైజర్, అంగన్వాడీ టీచర్స్ గ్రామం లోని మహిళలు స్వచ్ఛందగా సోమవారం మాదక ద్రవ్యాల వినియోగం, వాటి ప్రభావం, బాలల హక్కులు, సమస్యలు, చట్టాలపై , చైల్డ్ హెల్ప్ లైన్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం సమాజాన్ని, ముఖ్యంగా యువతను నాశనం చేస్తోందని, అందరి భాగస్వామ్యంతోనే మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించగలమని, ప్రతి ఒక్కరు చైతన్యవంతులై, ఈ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మాదకద్రవ్యాల వలన కలిగే శారీరక, మానసిక, సామాజిక ప్రభావాలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాల రవాణా, విక్రయం, వినియోగం జరిగితే వెంటనే డయల్ 100, 14446, 1908 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అనంతరం మహిళా సాధికారత కేంద్రం ఇంచార్జి కోఆర్డినేటర్ అనూష, మమత బేటీ బచావో బేటీ పడావో పథకం పై విద్యార్థులకు అవగాహన కల్పించగా, బాలల హక్కులు, రక్షణ చట్టాలు, బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలపై , మిషన్ వాత్సల్య స్కీమ్ గురించి సూపర్ వైజర్ జయప్రద, సరోజన గారు డి పిసియు సోషల్ కుమార్‌లు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదక ద్రవ్యాల నిర్మూలన గురించి రంగోలి, ముగ్గుల కాంపిటీషన్స్, ప్రతిజ్ఞ ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ప్రైజులు అందచేయడం జరిగింది సూపర్ వైజర్ జయప్రద, సరోజన పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజు మరియు అంగన్వాడీ టీచర్స్ రమణమ్మ , అనిత, త్రివేణి పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**రాయపర్తి, అక్టోబర్ 27 (జనంసాక్షి):** మండలంలోని కొలన్ పల్లి,కొండూరు, రాయపర్తి, మైలారం,జేతురామ్ తండాలో ఐకెపి ఆధ్వర్యంలో, రాయపర్తి రైతువేదిక వద్ద పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,డిఆర్డిఓ రాంరెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.అన్నదాతల ఆర్థిక అభివృద్ధియే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ధాన్యం కొనుగోలులో ఎలాంటి అవకతవకలు జరగవద్దని,రైతులు పండించిన ప్రతి ధ్యానం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు.రైతుల పంటకు(సన్న రకం) ప్రభుత్వం మద్దతు ధరతో పాటు రూపాయలు 500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే దేశంలో ఎన్నడూ లేనివిధంగా ఏకకాలంలో రైతు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ డి.కిష్టయ్య,డీఎంసివిల్ సప్లయస్ బీ సంధ్యారాణి ,డీపీఎం దాసు,ఏపీఎం రవీందర్,ఎమ్మార్వో శ్రీనివాస్,ఎంపీడీవో కిషన్,బ్లాక్ అధ్యక్షుడు హమ్య, మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,టీపీసీసీ మాజీ సెక్రటరీ బిల్లా సుధీర్‌రెడ్డి, మండల ముఖ్య నాయకులు కృష్ణమాచార్యులు, మహేందర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,మాచర్ల ప్రభాకర్, ఎసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు,రైతులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు

### సద్వినియోగం చేసుకోవాలి

- తొర్రూరు ఏపీఎం సునీత
- మడిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**తొర్రూరు, అక్టోబర్ 27 (జనంసాక్షి):** మడిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవని రైతు నేస్తం వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు మండల ఏపీఎం సునీత అన్నారు. సోమవారం మండలంలోని మడిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏపీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏపీఎం సునీత మాట్లాడుతూ రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండేందుకే మండల సమాఖ్య ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక రైతు క్రమశిక్షణతో నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని అధికారులు కొనుగోలు చేస్తారని అన్నారు. వరి ధాన్యం పరంగా ఎవరికి ఎలాంటి సమస్యలు ఉన్న అధికారులపై దురుసుతనంతో ప్రవర్తించకుండా సమన్వయం పాటించి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా సహకరించాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ నల్లూరి రామలింగం, నలుగురికి సేవ చేయాలనుకునే సేవా తత్పరుడు, రైతు రావుల అనిల్ రెడ్డి, సీసీ దద్దు మహేందర్, చైర్ పర్సన్ లక్ష్మి, ఎఫ్.పి.సి సి.ఈ.ఓ, ఏ.ఈ.ఓ, మదర్ తెరిసా మండల సమాఖ్య అధ్యక్షురాలు కనుక మహాలక్ష్మి, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ (వివోఏ) వనిత, మహిళా సంఘం సభ్యులు గ్రామ రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి రూ.11 వేల 300 ఆర్థిక సహాయం

**చెన్నారావుపేట, అక్టోబర్ 27(జనంసాక్షి):** మండలంలోని కాల్ నాయక్ తండాలో ఇటీవల మరణించిన గుగులోతు జోగ్య కుటుంబానికి తండా యువకులు 11 వేల 300 రూపాయలు, 25 కిలోల బియ్యంను ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు కిషన్, బాదావత్ వీరన్న, భూక్య రమేష్, బానోతు వీరు, లావుడ్య తిరుపతి, గుగులోతు తిరుపతి, గుగులోతు లచ్చిరాం, బానోతు గణేష్, గుగులోతు నరేష్, బాదావత్ తిరుపతి, గుగులోతు రాజు, చిన్న, గుగులోతు రవికుమార్, గుగులోతు శ్రీను, గుగులోతు శ్రీను, గుగులోతు నవీన్, బాదావత్ తిరుపతి, బానోతు సైదిరాజు, బానోతు రవి, లావుడ్య దేవ్ సింగ్, గుగులోతు వీరులాల్, గుగులోతు వీరు, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ అరెస్టులతో ఆదివాసీ ఉద్యమాన్ని ఆపలేరు

- నవంబర్ 03న చలో ఐటిడిఏ ఏటూర్ నాగారం ముట్టడి
- తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ దొర



**కొత్తగూడ అక్టోబర్ 27 (జనంసాక్షి) :** మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో తుడుం దెబ్బ మండల నాయకులు సమావేశంలో నవంబర్ 03 న ఐటిడిఏ ఏటూర్ నాగారం ముట్టడి కరపత్రాలను ఆవిష్కరణ చేయడం జరిగింది. తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ దొర మాట్లాడుతూ 1976 లో అక్రమంగ ఎస్టి జాబితా లో కలసిన సుగాలి లంబాడి బంజారా ల వలన మూల వసూలైన ఆదివాసీ లకు అన్యాయం జరుగుతుంది. 50 సంవత్సరాలుగా ఆదివాసీల కు తీవ్రం అన్యాయం జరుగుతుంది. అందులో భాగంగా నవంబర్ 03 న ఛలో ఏటూర్ నాగారం లంబాడాలను ఎస్టి జాబితా నుండి తొలిగించాలి అని వై జంక్షన్ నుండి ర్యాలి ఐటిడిఏ ఏటూర్ నాగారం ముందు మహా ధర్నా కీ తెలంగాణ ఆదివాసీ ప్రజా సంఘాల రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ ) పిలుపునివ్వడం జరిగింది. ఇటీవల సుప్రీం కోర్ట్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలకు 4 వారల గడువు ఇచ్చి నివేదికలు పంపాలని సూచించిన కూడా సుప్రీం కోర్ట్ ఇచ్చిన గడువు పూర్తి కావస్తున్న ఈ ప్రభుత్వలు ఇంక కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమనికి కొత్తగూడ మండల కేంద్రం లో ఉన్న ఆదివాసీ ప్రజలు ఆదివాసీ అన్ని శాఖల ఉద్యోగులు ఆదివాసీ ప్రజా సంఘల నాయకులు ఆదివాసీ మహిళలు ఆదివాసీ యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్టంలో ఎస్టి జాబితా లో అక్రమంగా కలిసిన సుగాలి లంబాడి బంజారా కులాలు అక్రమంగా కలిశారని ఆర్టికల్ 342(1)(2) కీ విరుద్ధం గా ఎస్టి జాబితా లోకి వచ్చారాని టి ఏ సి తీర్మాణం జరగలేదని కేవలం ఓటు బ్యాంకు కోసమే వాళ్ళను కలిపారు అని అన్నారు. అక్రమ అరెస్ట్ లతో ఆదివాసీ ఉద్యమన్ని ఆపలేరు. అక్టోబర్ 26 నా మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో జరిగిన ఆదివాసీ నిరుద్యోగ మార్చ్ పాస్ట్ కార్యక్రమనికి వచ్చే ఆదివాసీ గొంతుక ఆదివాసీ యువ నాయకులు డా. మైపతి అరుణ్ కుమార్ ని బయటికి రాకుండా అక్రమంగా హౌస్ అరెస్టు చేయడాన్ని యావత్ ఆదివాసీ సమాజం తీవ్రంగా కండిస్తుంది. ఆదివాసీలు పూర్వం నుండి తమ హక్కుల కోసం పోరాడారు అని ఆదివాసీలు తమ స్వేచ్ఛ స్వాతంత్రం తమ హక్కుల కోసం ఆర్యులు కాకతీయులు ముస్లిం బ్రిటిష్ నిజం లతో పోరాడి తమ హక్కులను దక్కించుకున్న చరిత్ర ఆదివాసీ లకు ఉందని పోరాటం లో ఎందరో ఆదివాసీ పోరాట యోధులు ఆదివాసీ ల హక్కుల కోసం నెత్తురు చిందించారు అని అక్రమ కేసులు అరెస్టు లతో ఆదివాసీల ఉద్యమాన్ని ఆపలేరు అని అన్నారు. ఈ కార్యక్రమం లో తుడుం దెబ్బ మండల నాయకులు మల్లెల సారయ్య కోటేం నాగేశ్వర్ రావు ఈసం వెంకన్న తుర్స అనిల్ తుర్స క్రిష్ణ ఈసం రంగా రావు దనసరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# యువత సన్మార్గంలో ప్రయానించాలి

పరుపాటి శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి, అక్టోబర్ 27 (జనంసాక్షి):** యువత సన్మార్గంలో ప్రయాణించి సమాజానికి కీర్తిని తీసుకురావాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని జగన్నాథపల్లి గ్రామానికి చెందిన యువకులు ,మహిళల వినతి మేరకు సోమవారం డీజే బాక్స్ సెట్ అందించారు. అనంతరం రాగన్న గూడెం గ్రామానికి చెందిన యాదమ్మ,సరికొండ వెంకటరెడ్డి,పానీష్ తండా కు చెందిన భూక్య లాలు నాయక్ భార్య కైక ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత పైన దేశభవిత ఆధార పడి ఉందన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. వినోదాలతో పాటు చదువు ఇతర రంగాల పై ద్రుష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, నాయకులు లేతాకుల రంగారెడ్డి,బద్దం వేణుగోపాల్ రెడ్డి,గజవెల్లి ప్రసాద్,భూక్య బద్రు నాయక్,గారె నర్సయ్య,సంకినేని ఎల్లస్వామి, కోల సంపత్,చందు రాం,ఉబ్బని సింహాద్రి,జీవన్,చందు లక్ష్మణ్,ఐత జంపి తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలి

జాక్ చైర్మన్ చుంచ రామకృష్ణ



**మహబూబాబాద్ బ్యూరో, అక్టోబర్ 27 (జనంసాక్షి):** లంబాడీలను ఎస్టీ జాబితాల నుండి తొలగించాలని 9 తెగల ఐక్యకార్య చరణ కమిటీ చైర్మన్ చుంచ రామకృష్ణ అన్నారు. మహబూబాబాద్ లోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర్లో ఉన్న కొమరం భీమ్ విగ్రహానికి పూలమాల వేసి, ఆర్తి గార్డెన్ వరకు యువత కవాతు నిర్వహించారు. అనంతరం దబ్బ సాయికుమార్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో జాక్ చైర్మన్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా మహబాద్ తండా కాదని మానుకోట గడ్డ ఆదివాసుల అడ్డ అని, బ్రిటిష్ వారికే భయపడని మేము లంబాడీలకు ఎలా భయపడతామని అన్నారు. 10 సంవత్సరాలు నిరంకుశంగా పరి పాలించిన దొరలకే భయ పడని జాతి ఆదివాసి జాతి అన్నారు. వచ్చే మేడారం జాతర నాటికి సుప్రీంకోర్టు న్యాయ వ్యవస్థ వ్యవస్థద్వారా లంబాడీలను తొలగించకపోతే ఆదివాసులమే కాదన్నారు. ఈ పోరాటంలో చట్ట భద్రతలేని లంబాడీలను తొలగించే పోరాటం ఆదివాసుల సబ్బండ వర్గాల మద్దతు తెలపాలని కోరారు. రానున్న రోజుల్లో ఆదివాసీలకు చెందాల్సిన రిజర్వేషన్ల తొమ్మిది తెగల దేవతల శక్తి మీకు తెలియదన్నారు. మా ఉద్యోగాలు నాకు రావాలని మాకు చెందాల్సిన గ్రూప్ వన్ గ్రూప్ టూ గ్రూప్ త్రీ గ్రూప్ ఫోర్ అదేవిధంగా ఏజెన్సీ ఉద్యోగాలు అన్ని ఆదివాసులకే చెందాలని, రాజ్యాంగంలో బిఆర్ అంబేద్కర్, ఆదివాసి ముద్దుబిడ్డ జైపాల్ సింఘ్ యుండా ఐదవ షెడ్యూల్ ఆరో షెడ్యూల్ లో ఉన్న ఉద్యోగాలు కావాలన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులే ముఖ్యపాత్ర పోషించాలని, గోర్ బంజారా లో అక్రమంగా ఏజెన్సీ పొందుతున్నారని, అసలైన ఆదివాసీలు లేనా 9 తెగల ఆదివాసీలకు అన్యాయం జరుగుతుందన్నారు. నిరుద్యోగ యువత మలిదశ పోరాటంలో పాల్పంచుకోవాలని, ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీలకు అనుకూలమైన తీర్పు ఇవ్వాలని కోరారు. బీసీ లో ఉన్న వారిని ఎస్టీలో జాబితాలో ఎలా కలుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఏఎస్పీ కుర్సం సీతారాములు, జిల్లా బీజేపీ నాయకులు యాప సీతయ్య, గట్టు వెంకటేశ్వర్లు, సతీష్, దబ్బకట్ల సుమన్, వట్టం సాయిలు, పులి శ్రీను, కల్తీ సత్యనారాయణ, వివిధ మండలాల జాక్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డీసీపీ



**బెల్లంపల్లి, అక్టోబర్ 27, (జనంసాక్షి):** బెల్లంపల్లి మండలం తాళ్ల గురిజాల పోలీస్ స్టేషన్ను సోమవారం మంచిర్యాల డీసీపీ భాస్కర్ తనిఖీ చేశారు. తాళ్ళగురిజాల పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలు వాటి గురించి తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. పిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలని రిసెప్షన్ ఆఫీసర్, సిబ్బందికి సూచించారు. పెండింగ్ కేసులు త్వరగా పరిష్కరించాలని, రౌడీ షీటర్స్, హిస్టరీ షీటర్స్, అనుమానితుల పైన నిరంతర నిఘా పెట్టాలని అదేశించారు. సైబర్ నేరాలు, గంజాయి మత్తు పదార్థాలు, పోక్సో చట్టం, షీ టీమ్స్, భరోసా సెంటర్, 100 డయల్ పైన ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నేరాల నియంత్రణపై ప్రత్యేక ద్రుష్టి సారించాలని ఆదేశించారు. పోలిస్టేషన్ లోని ఫైళ్ళు, రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్, పరిసరాలను పరిశీలించి ఎస్సై బి.రామకృష్ణను, సిబ్బందిని అభినందించారు. ఆయన వెంట బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ సీహెచ్ హనోక్, సిబ్బంది ఉన్నారు.

# ఎన్నారై ఆర్థిక సహాయంతో పాఠశాల విద్యార్థులకు సీల్డ్ వాటర్ బాటిల్స్ పంపిణీ



**మహదేవపూర్ అక్టోబర్ 27 (జనంసాక్షి):** మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన జిల్లెల్ల సమ్మిరెడ్డి ఎన్నారై( అమెరికా ) వారి సౌజన్యంతో ఉపాధ్యాయులు మడకమధు ఆధ్వర్యంలో సోమవారం రోజున మహదేవపూర్ మండల లోని బెగులూర్ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు సీల్డ్ వాటర్ బాటిల్ పంపిణి చేశారు. ఈ పంపని కార్యక్రమంలో కాటారం డిఎస్పి సూర్యనారాయణ. సీఐ వెంకటేశ్వర్లు. ఎస్సై పవన్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయులుకూడ 120 సీల్డ్ వాటర్ బాటిల్స్ విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పరచుకొని దాని కోసం నిరంతరం కృషి చేయాలని తమ సమాజాన్ని నిర్మించాలంటే ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యక్తిగత నిర్మాణం సేవాభావం నైతిక విలువలు నేర్పాలని మెరుగైన సమాజ నిర్మాణములు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని సూచించారు. అనంతరం ఉపాధ్యాయులు మడక మధు. ప్లాస్టిక్ వలన జరిగే అనార్థాలను వివరిస్తూ పాఠశాలలో వాటర్ బాటిల్ పెట్టి ప్రతిరోజు కనీసం నాలుగు లీటర్ల నీళ్లు చైల్డ్ బట్టలు పట్టుకొని అందరు కూడా త్రాగి ఆరోగ్యవంతంగా సమాజాన్ని నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్మూర్తి ఎంఈఓ ప్రకాష్ బాబు. శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.కటకం అశోక్. గ్రామ పెద్దలు చల్ల ఓదెలు. శివరాజ్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్. సాయి. కుమార్. ప్రవీణ్. మౌనిక .లక్ష్మి. గ్రామస్తులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగిందన్నారు.

# మద్యానికి బానిసై ఆత్మహత్య

**ఖానాపూర్ అక్టోబర్ 27 (జనంసాక్షి):** పట్టణంలోని శాంతినగర్ కాలనీకి చెందిన కోమటిపల్లి నడిపి పోశెట్టి (50) మద్యానికి బానిసై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై రాహుల్ గైక్వాడ్ కథనం ప్రకారం ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. మృతుడు గత కొంతకాలంగా టీబీ వ్యాధితో బాధపడుతున్నాడని దానికి తోడు మద్యానికి బానిస కావడంతో ఆయన మనస్తాపం చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వివరించారు.

# విత్తన కంపెనీలతో జాగ్రత్త

## మండల వ్యవసాయ అధికారి యాదగిరి



**ఆత్మకూరు, అక్టోబర్ 27 (జనం సాక్షి):** రైతులకు విజ్ఞప్తి చేస్తున్నవిత్తన మొక్కజొన్న ఏజెంట్స్ ని ఎన్నుకొనే విషయం లో రైతులు జాగ్రత్తగా వుండండి.ఏజెంట్స్ దగ్గర రైతులు అగ్రిమెంటు తప్పనిసరిగా తీసుకోవాలి.విత్తన మొక్కజొన్న వేసుకొనే రైతులు ఏజెంట్స్ విషయం లో జాగ్రత్తలులు పాటించాలి, విత్తన మొక్కజొన్న వేసుకొనే వారు ఏజెంట్స్ రైతుకు అగ్రిమెంట్ ఇస్తా అన్న ఏజెంట్ ని మాత్రమే ఎన్నుకోవాలి, కొందరు రైతులు వాళ్ళ భూమి మొక్కజొన్న సాగు కి అనువుగా వుందా లేదా అని తెలుసుకోకుండా విత్తన మొక్కజొన్న వేస్తారు. అల చేయటం వలన దిగుబడులు బాగా తగ్గుతాయి, కంపేనీ ఏజెంట్స్ కూడా రైతుల భూమి సాగుకి అనుకూలంగా వుందా లేదా అని చూడకుండా విత్తనాలు ఇస్తారు, ఈ విత్తన మొక్కజొన్న మేరక భూములు, నీటి అవకాశం వున్నా భూములలో మాత్రమే వేసుకోవాలి, దిగవ పొలాలలో, ఎర్ర భూములు, ఇసుక భూములలో విత్తన మొక్కజొన్న వేసుకోవద్దు, విత్తన మొక్కజొన్నకు పెట్టుబడి ఎక్కువ, చీడ పీడలు ఎక్కువ అందుకని రైతులు అనువుగా వున్నా భూమి నీటి వసతి వున్నా భూమిలో మాత్రమే వేసుకోవాలి. ఏజెంట్స్ ఎన్నుకొనే ముందు అతను తప్పకుండా స్థానికంగా వున్న వారిని మాత్రమే ఎన్నుకోవటానికి ప్రయత్నం చేయండి. తెలియని ఏజెంట్స్ వచ్చి ముందుగా పెట్టుబడికి డబ్బులు ఇస్తాము అని ఆశ చూపి తక్కువ దిగుబడి వచ్చే విత్తనాలు ఇచ్చే అవకాశం వుంది, ప్రతి రైతు ఎంత దిగుబడి వస్తుంది అని తెలుసుకొని కంపెనీ నుండి అగ్రిమెంట్ తప్పకుండ తీసుకోవాలి, రైతుకు దిగుబడి లో ఏమయినా నష్టం జరిగి నప్పుడు అగ్రిమెంట్ ప్రకారం మీకు వచ్చిన నష్టం కంపినీ కానీ, ఏజెంట్స్ కానీ భరించి మీకు నష్ట పరిహారం ఇస్తారు, అందుకే విత్తన మొక్కజొన్న వేసే ప్రతి రైతు తప్పకుండ అగ్రిమెంట్ తీసుకొని విత్తన మొక్కజొన్న వేసుకోవాలి అని వ్యవసాయ శాఖ ద్వారా తెలియ పరుస్తున్నాము. అని ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి యాదగిరి రైతులకు తెలియజేశారు.

## సోమన్న ఆలయానికి వచ్చిన భక్తుడు గుండెపోటుతో మృతి



**పాలకుర్తి, అక్టోబర్ 27(జనంసాక్షి)** కార్తీక మాసాన్ని పురస్కరించుకొని శ్రీసోమేశ్వర లక్ష్మీన్సింహస్వామి ఆలయానికి దర్శనం కోసం వచ్చిన భక్తుడు గుండెపోటుతో మృతి చెందిన ఘటన సోమవారం మండల కేంద్రంలో జరిగింది. ఆలయ అధికారులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మహబూబా బాద్ జిల్లా. పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామానికి చెందిన పాకనాటి సోమారెడ్డి (65) కుటుంబ సభ్యులతో కలిసి సోమేశ్వరాలయానికి దర్శనం కోసం వచ్చారు. గర్భగుడిలో శివుడికి అభిషేకం చేసి పక్కనే ఉన్న నర్సింహస్వామి దర్శించుకొంటున్న సమయంలో ఒక్కసారిగా గుండెపోటుతో కుప్పకూలాడు. వెంటనే కుటుంబ సభ్యులు, ఆలయ అధికారులు, స్థానిక ఎస్సై పవన్ కుమార్ సోమారెడ్డికి కార్డియో పల్మనరీ రీసెర్ఫిషన్ (సీపీఆర్) చేశారు. తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వెంటనే ఓ ప్రైవేటు వాహనంలో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. సోమారెడ్డికి గతంలోనే గుండెకు స్టంట్ పడిందని కుటుంబ సభ్యులు తెలిపారు. సోమారెడ్డి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, రైతు బంధు మండల కన్వీనర్ గా పని చేశాడు. ప్రస్తుతం అపార్టీలోనే కొనసాగుతున్నాడు.

## శ్రీ లక్ష్మీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్ నల్ల అండాలు

**పెద్దవంగర అక్టోబర్ 27(జనం సాక్షి )** రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని చేర్మెన్ నల్ల అండాలు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో శ్రీలక్ష్మి వరి ధాన్యం కొనుగోలు కేంద్రం (ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఉమ్మడి కొడకండ్ల మార్కెట్ చైర్మన్ నల్ల అండాలు ప్రారంభించారు.ఈ సందర్భంగా నల్ల అందాలు మాట్లాడుతూ.రైతులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా,పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం. వరి కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా కొనుగోలు జరగాలి. రైతులను ఎవరైనా ఇబ్బంది పడితే వెంటనే సమాచారం ఇవ్వాలి. ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదు, అని అని అన్నారు. అలాగే, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద తూకాలు, తేమ శాతం కొలిచే పరికరాలు సక్రమంగా పనిచేయాలని, చెల్లింపులు సమయానికి జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన ధ్యేయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నాయకత్వంలో ప్రతి రైతు కష్టం ఫలించేలా చర్యలు కొనసాగుతున్నాయి. రైతు సంతోషంగా ఉండడమే తెలంగాణ అభివృద్ధికి మూలం, అని చేర్మెన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ముద్దసాని సురేష్, ఉపాధ్యక్షులు రంగు మురళి, డైరెక్టర్ లు బానోత్ గోపాల్, ముత్యాల పూర్ణచంధర్, సంకెపల్లి రవీందర్ రెడ్డి,మండల రాములు, రఘుపతి, సునీత,రైతులు, తదితరులు పాల్గొన్నారు..



# సీసీఐ కేంద్రాల్లోనే రైతులు పండించిన పత్తికి మద్దతు ధర

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, అక్టోబర్ 27( జనం సాక్షి):**సీసీఐ కేంద్రాల్లోనే రైతులు పండించిన పత్తికి కనీస మద్దతు ధర లభిస్తుందని, రైతులెవరూ ప్రైవేటు వ్యక్తులకు పత్తిని అమ్ముకుని నష్టపోవద్దని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం రోజు చిట్యాల మండలం శాంతినగర్ శివారులోని ఆంజనేయ ఆగ్రో ఇండస్ట్రీస్ కాటన్ మిల్లులో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీసీఐ కొనుగోలు కేంద్రంలో ప్రైవేట్ వ్యాపారులను ప్రోత్సాహించవద్దని, బయ్యర్ మాత్రమే మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని సూచించారు. రైతులు పండించిన పత్తిని సీసీఐ కేంద్రాలకు తెచ్చే ముందు తేమ లేకుండా ఉండేలా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. సీసీఐ కేంద్రాల్లో పత్తిని విక్రయించాలంటే తప్పనిసరిగా కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకోవాలని పేర్కొన్నారు. సీసీఐ కేంద్రాల్లో రైతులకు సరిపడ వసతులు కల్పించాలని సంబంధిత శాఖల అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఐటిడిఏను తరలించొద్దు



## ఆదివాసి సంఘాల జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్

**ఏటూరునాగారం,అక్టోబర్ 27(జనంసాక్షి).**ఆదివాసి సంఘాల జేఏసీ అత్యవసర సమావేశం ఐటిడిఏ ప్రాంగణంలో తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జేఏసీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ మాట్లాడుతూ,ఏటూరునాగారం ఐటిడిఏ భవనం పాత బడి పోయింది అనే కారణం తో జంబోరి గ్రౌండ్ స్థలం లోకి మార్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.క్రాస్ రోడ్డు లో ఉన్న ఐటిడిఏ తో ఆదివాసీ లకి ఒక చారిత్రక గుర్తింపు ఉందని, ఆ గుర్తింపు ని కనుమరుగు చేసే ఆలోచన ను మానుకోవాలని హితవు పలికారు.నూతన ఐటిడిఎ ప్రాంగణం నిర్మించడానికి ప్రస్తుతం ఉన్న ఐటిడిఎ స్థలం తో పాటు, ప్రక్కనే ఉన్న స్థలాన్ని కూడా ఉపయోగించు కోవచ్చు అన్నారు.నూతన ఐటిడిఏ ప్రాంగణం తో పాటు గిరిజన మ్యూజియం కూడా ఏర్పాటు చేయాలని, ఆదివాసి ప్రజల అభిప్రాయం మేరకు ప్రస్తుతం ఉన్న చోటే నూతన ఐటిడిఎ నిర్మాణం కూడా చేయాలని ప్రభుత్వానికి సూచించారు.ఈ కార్యక్రమంలో తుడుం దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ కుమార్, ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేష్, జేఏసీ వైస్ చైర్మన్ ఊకె రవి, తుడుం దెబ్బ ములుగు జిల్లా అధ్యక్షులు చందా మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాపుల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధికి నివారణ టీకాలు

**శాయంపేట, అక్టోబర్ 27 (జనం సాక్షి)** మండలంలోని సాధనపల్లి గ్రామంలో పాఠశాల ఆవరణలో గ్రామంలోని పశువులకు స్థానిక పశువైద్యాధికారి డాక్టర్ సునిల్ మరియు ప్రజ్వాల్ సంస్థ సంయుక్తంగా గ్రామంలోని 125 తెల్లజాతి పశువులకు మరియు నల్లజాతి 80 జీవాలకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను వేయటం జరిగిందని తెలిపారు .అనంతరం ప్రజ్వాల్ సంస్థ ప్రాజెక్టు యూనిట్ మేనేజర్ మానస మాట్లాడుతూ మూగజీవాలు వాటి బాధలను చెప్పలేవని ముందుగానే రైతులు నివారణకు టీకాలు వేసుకొని మూగజీవాలను రక్షించుకోవాలని రైతులు ఆర్థికంగా నష్టపోకుండా జాగర్త పడాలని వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్ బాబు, రవి , సదానందం , గ్రామ రైతులు నవయుగ సొసైటి డైరెక్టర్ జంగ సమ్మయ్య , ప్రజ్వాల్ ప్రతినిధి రవిచందర్, పోడెమేకల. తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుశాఖ ఆధ్వర్యంలో మెగా రక్త శిబిరం

### రక్తదాతలుసమాజంలో నిజమైన దేవుళ్లు



### జిల్లా ఎస్పీ జానకీ షర్మిల

**నిర్మల్ బ్యూరో, అక్టోబర్27,(జనంసాక్షి)** నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారుఎస్పీ జానకి షర్మిల స్వయంగా రక్తదానం చేసి పోలీసు సిబ్బంది, ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారు. భైంసా అడిషనల్ ఎస్పీ అవినాష్ కుమార్ ఐపీఎస్, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపీఎస్ తదితరులు రక్తదానం చేశారు. వ్యాపారవేత్తలు, రైతులు, ఆటో యూనియన్లు, యువతతో పాటు డిఎమ్ హెచ్ ఓ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 350 మందికి పైగా రక్తదానం చేసినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, "ప్రతీ రక్తపు బొట్టు ఒక ప్రాణాన్ని కాపాడుతుందని రక్తదాతలు సమాజంలోని నిజమైన దేవుళ్లు అని ఆమె కొనియాడారుఈకార్యక్రమంలో పోలీసు అధికారులు, డాక్టర్లు, మెడికల్ సిబ్బంది, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఖానాపూర్ అక్టోబర్ 27 (జనం సాక్షి)** విద్యుత్తు సరఫరా ఆధునీకీకరణ పనులలో భాగంగా పట్టణంలోని బస్టాండ్ ప్రాంతంలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడనున్నట్లు ఆ శాఖ ఏఈ రాంసింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. బస్టాండ్ ప్రాంతంలోని ఏఎంకే ఫంక్షన్ హాల్, టవర్స్ కాలనీ, బస్టాండ్ చుట్టుపక్కల వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# మడికొండ పోలీస్ స్టేషన్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం



## విద్యార్థులకు అవగాహన కల్పించిన ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్

**హనుమకొండ ప్రతినిధి అక్టోబర్ 27 (జనం సాక్షి) :** మడికొండ పోలీస్ స్టేషన్ నందు అమరవీరుల సంస్మరణ దినోత్సవాల లో భాగంగా సోమవారం వరంగల్ పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, సెంట్రల్ జోన్ డిసిపి అంకిత్ సలహాల మేరకు, కాజిపేట్ ఏసిపి ప్రశాంత్ రెడ్డి సూచనల మేరకు మడికొండ పోలీస్ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ సారథ్యంలో మడికొండ బాయ్స్ స్కూల్ మడికొండ గర్ల్స్ స్కూల్ విద్యార్థులను పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి వారికి పోలీస్ స్టేషన్ లో ఓపెన్ హౌస్ ప్రోగ్రామ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ విద్యార్థులతో మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమనగా పోలీస్ స్టేషన్ అంటే విద్యార్థులు కానీ ప్రజలు కానీ ఎవరు కూడా స్టేషన్ రావడానికి భయపడకూడదని వారికి ఏ సమయంలో అయినా వచ్చే విధంగా స్టేషన్ తలుపులు తెరిచే ఉంటాయని సూచించడం జరిగింది. అదే విధంగా పోలీస్ సిబ్బంది ఏ విధంగా పని చేస్తారు అని తెలపడంతో పాటు సంబంధిత రికార్డులు అయినా జనరల్ డైరీ, ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్, సన్నిహిత రిజిస్టర్, రైట్ గేర్ ఏక్విప్మెంట్, విహెచ్ఎఫ్ సెట్, మొదలగునవి అన్ని చూపించడం జరిగింది. అంతేగాకుండా పిల్లలకు ప్రస్తుత సమాజంలో జరుగుతున్న సామాజిక దురాచారాలు అయినా బాల్య వివాహాలు, ఈవ్ టీసింగ్,గుట్కా, గుడుంబా, గాంబలింగ్, వంటి వాటి పట్ల పోలీస్ వారి కఠిన వైఖరి ఉంటుందని సూచించడం జరిగింది. ఎవరికైనా ఆపద వస్తే వెంటనే స్పందించడం డయల్ 100 వాడడం మరియు రోడ్డు ప్రమాదాలు, మద్యం సేవించి వాహనం నడపటం వలన జరిగే ప్రమాదాలు తెలపడం జరిగింది. ప్రస్తుత కాలంలో ఆన్లైన్ ద్వారా జరుగుతున్న నేరాల పట్ల సరైన అవగాహనా కల్గి ఉండాలని ఆన్లైన్ లో గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైనా ఆపద సంభవిస్తే వెంటనే 1930 కి సమాచారం అందించాలని సూచించారు

.అంతేగాకుండా స్టేషన్ లో ఉన్న ప్రతి ఆఫీస్ రూమ్ లు అయినా ఎస్ హెచ్ ఓ ఆఫీస్,సన్నిహిత, రైటర్స్ రూమ్ అన్ని చూపించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ గా ఎస్సై లు రాజ్ కుమార్, రామ్ మోహన్ పోలీస్ సిబ్బంది మరియు 500 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన వెంకట శివానంద్



**చెన్నారావుపేట, అక్టోబర్ 27 (జనం సాక్షి):** చెన్నారావుపేట మండలం నూతన ఎంపీడీవో గా వెంకట శివానంద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపీడీవో గా పనిచేసిన నల్ల శ్రీవాణి నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోను మండల ప్రజా పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది, మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, జూనియర్ అసిస్టెంట్ లు అనిల్ కుమార్, షాదాబ్, హౌసింగ్ ఏఈ భవ్య, టైపిస్టు రజిత, పంచాయతీ కార్యదర్శులు గోడిశాల వికాస్ గౌడ్, శ్యామ్, శ్రీనాద్ నిట్టు, చేరాలు, మహేష్, ప్రమీల, అనిత, మమత, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**మల్హర్, అక్టోబర్ 27 (జనంసాక్షి)**మండలంలోని కుంభంపల్లి, గట్టుపల్లి, వల్లెంకుంట గ్రామాల్లోని పంట పొలాలను సోమవారం మండల వ్యవసాయ శాఖ అధికారిని బి.శ్రీజ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. కూరగాయలు సేంద్రీయంగా పండించాలని అప్పుడే నేల సారవంతంతో పాటు ఆరోగ్యం బాగుంటుందని తెలియజేశారు. వరి పొలాల్లో సస్యరక్షణ చర్యలను రైతలకు వివరించారు. పత్తి రైతులకు కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుంటేనే పత్తి అమ్ముకోవడానికి వీలుంటుందని తెలియజేశారు. రైతులకి ఎలాంటి సందేహాలు ఉన్న వారి క్లస్టర్ ఏఈఓలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అనూష, రైతులు పాల్గొన్నారు.



## ముల్కనూరులో సహకార గ్రామీణ సొసైటీలో పత్తి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**భీమదేవరపల్లి:అక్టోబర్ 27 (జనం సాక్షి)** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి సంఘం ఆధ్వర్యంలో సోమవారం మార్కెట్ సొసైటీ పరిధిలోని పారా బాయిల్డ్ రైస్ మిల్లు ఆవరణలోపత్తి కొనుగోలును ప్రారంభించారు. అలాగే మండలంలోని మల్లారం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిజిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి,సంఘ జనరల్ మేనేజర్ ఎం.రాం రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు తమ పంటను విక్రయించి లాభపడాలని సూచించారు. ధాన్యం తేమ శాతం,నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు .మండల వ్యవసాయ అధికారి పద్మ,విస్తరణ అధికారి సుమలత రైతులకు కొనుగోలు విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సంఘ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సతీష్, మిల్లు మేనేజర్ అభిలాష్ రెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు,రైతులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్



ఆత్మకూరు, అక్టోబర్ 27 (జనం సాక్షి): రక్తదానం ప్రాణ దానంతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదానమునకు ముందుకు రావాలని ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సంతోష్ పిలుపునిచ్చారు. ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో లో పోలీస్ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ అమరవీరుల జ్ఞాపకార్థం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం జరుగుతుంది. మంగళవారం రోజున భూపాల్ పల్లి రోడ్డు డిపిఆర్ గార్డెన్ పరకాల లో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్నామని సీఐ సంతోష్ తెలియజేశారు. 18 సంవత్సరాలు నిండిన యువకులు అందరూ రక్తదానం చేసి విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం. రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరం అవుతుందని దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడుకోవచ్చునిచేసుకోవాలని అన్నారు. రక్తదాన శిబిరానికి రక్తదానం చేసేందుకు యువకులు ముందుకు రావాలని అన్నారు. ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడ వచ్చు అన్నారు. రక్తం నుండి ప్లాస్మ, ప్లేట్ లెట్లు, ఎర్ర,తెల్ల రక్త కణాలు వంటి కంపో నెంట్లు అందించవచ్చు అన్నారు.

# మేడారంలో రైతు సహకార సంఘం గోదాం ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కకి వినతి



**ములుగు ప్రతినిధి-తాడ్వాయి,అక్టోబర్ 27(జనంసాక్షి).**మేడారం లో రైతు ల కోసం సహకార సొసైటీ గోదాం ఏర్పాటు చేయాలి అని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క కి రైతు లు వినతి పత్రం ఇచ్చారు. సోమవారం మేడారం వచ్చిన మంత్రి సీతక్క కి రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండలం ఉపా ధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్రావు పటేల్, సీతక్క యువసేన జిల్లా అధ్యక్షులు చెర్ప రవీందర్ మాట్లాడుతూ, మేడారం లో రైతు సహకార రైతు గోదాం ఏర్పాటు చేరినట్లయితే మేడారం చుట్టు ప్రక్కన ఉన్న ఆరు గ్రామపంచాయతీ లలో ఉన్న 18 గ్రామాలలో రైతులకు యూరియా కోసం తాడ్వాయి వెళ్లే ఇబ్బంది తప్పుతుంది అని అన్నారు. బయక్కపేట, కల్వపల్లి, నార్లపూర్, వెంగ్లాపూర్, గోనేపల్లి ఎలుబాక, పడిగాపూర్, ఊరట్టం, కొత్తూరు, కన్నెపల్లి, రెడ్డిగూడెం, మేడారం, గోనేపల్లి తదితర గ్రామాలలో రైతులకు తాడ్వాయి వెళ్లే బాధలు తప్పుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చర్ప వీరమోహన్ రావు, మం డలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి గజ్జెల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి



**పాలకుర్తి, అక్టోబర్ 27(జనంసాక్షి)** సుప్రింకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయి పై దాడిని ఖండిస్తూ నవంబరు 1న హైదరాబాద్లో జరిగే దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్ మాదిగ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పంచగుళ్ల ఆవరణలో ఎమ్మార్పీఎస్ మండల స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గవాయి పై దాడి జరిగి 20 రోజులు కావస్తున్నప్పటికి ఇంత వరకు ఎవరిని అరెస్టు చేయాలేదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు చెరిపల్లి యాదగిరిస్వామి. దండు రామచంద్రు, జలగం నరేష్, గడ్డం రాజు, నాగరాజు. తదితరులు ఉన్నారు.

## ముల్కనూర్ బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సు టైరు పేలింది





**భీమదేవరపల్లి:అక్టోబర్ 27: (జనం సాక్షి)** భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బస్టాండ్ వద్ద సోమవారం ఉదయం ఆర్టీసీ బస్సుకు ప్రమాదం తృటిలో తప్పింది. ప్రయాణికులతో బయలుదేరిన వరంగల్ వన్ డిపో బస్సు బస్టాండ్ సమీపంలోని ఎత్తైన మోరిని ఢీకొనడంతో టైరు పేలిపోయింది. ఫుట్‌బోర్డు కూడా దెబ్బతింది. అయితే అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. బస్సులో ఉన్న ప్రయాణికులు ఒక్కసారిగా వచ్చిన శబ్దంతో భయాందోళనకు గురైనప్పటికీ ఆర్టీసీ సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి వారిని మరో బస్సులో సురక్షితంగా తరలించారు. స్థానికుల ప్రకారం, బస్టాండ్ వద్ద మోరి ఎత్తుగా ఉండటంతో తరచూ వాహనాలు ఇరుక్కుపోవడం, టైర్లు దెబ్బతినడం వంటి సమస్యలు జరుగుతున్నాయి. గతంలోనూ ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నప్పటికీ అధికారులునిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రయాణికులు డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీ పనులు పూర్తి చేయకుండా కాంట్రాక్టరు వెళ్లిపోయిన కారణంగా బస్టాండ్‌లో బస్సులు తిరగడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. ఈ సమస్యపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



**ఏటూరునాగారం,అక్టోబర్ 27(జనంసాక్షి)**స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి రేణుక అధ్యక్షతన సైబర్ నేరాలపై అవగాహన సదస్సును సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కెనరా బ్యాంక్ మేనేజర్ హరిప్రసాద్, ఎస్బిఐ అసిస్టెంట్ మేనేజర్ పి అచ్యుత్, ఎస్సై నరేష్, సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ భాస్కర్, మరియు అనిల్ కుమార్ హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల, మోసాల పట్ల ఎలా జాగ్రత్తగా ఉండాలో వివరించారు. కేవలం ఆర్థిక లావాదేవీలకే పరిమితం కాకుండా వ్యక్తుల గోప్యత, జాతీయ భద్రత, సంస్థల కార్యకలాపాలు వంటి అనేక రంగాలను సైబర్ నేరాలు ప్రభావితం చేస్తున్నాయి. ఈ సైబర్ నేరాల పట్ల పడకుండా కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు వివరించారు. ఒకవేళ మీరు సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన రాకేష్ కిషోర్‌ను అరెస్ట్ చేయాలి ఎమ్మార్పీఎస్ నేత సోమన్న



**భీమదేవరపల్లి:అక్టోబర్ 27 (జనం సాక్షి):**భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయిపై జరిగిన దాడి దేశ ప్రజాస్వామ్యంపై దాడిగా భావించాలని దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్‌ను వెంటనే అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం భీమదేవరపల్లి మండల ముల్కనూరులో ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ అధ్యక్షతన జరిగిన కార్యకర్తల సమావేశంలోముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న మాదిగ మాట్లాడుతూ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి కేవలం వ్యక్తిపై కాదు అది దేశ న్యాయవ్యవస్థప్రజాస్వామ్య వ్యవస్థ దళిత సమాజంపై దాడి అని ఆవేదన వ్యక్తం చేశారు.దాడి ఘటనపై కేంద్ర ప్రభుత్వం సుమోటోగా విచారణ చేపట్టి నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే నవంబర్ 1న హైదరాబాద్‌లో జరగనున్న దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భీమదేవరపల్లి మండలంలోని ప్రతి గ్రామం నుండి బస్సులు ఏర్పాటు చేసి అధిక సంఖ్యలో ప్రజలు ర్యాలీలో పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాల ప్రకాష్, ఎమ్మార్పీఎస్ అక్కంపేట మండల ఇన్‌చార్జి తందూరి ఎల్లయ్య,తెలంగాణ అంబేద్కర్ సంఘం కార్యదర్శి కండే సుధాకర్,ఎమ్మార్పీఎస్ నాయకులు మాడుగుల అశోక్,వికలాంగుల పోరాట సమితి అధ్యక్షుడు పెండ్యాల కుమారస్వామి, హుస్నాబాద్ నియో జకవర్గ ప్రతినిధి పొన్నాల,సీనియర్ నాయకులు కడారి శ్రీనివాస్,ఇల్లందుల బాబు,కాదాస్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు

### మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్



**కొత్తగూడ అక్టోబర్ 27 జనంసాక్షి:**మహబూబాబాద్ జిల్లాకొత్తగూడ మండల రైతులకు రాయితీపై ప్రభుత్వం వ్యవసాయ పరికరాలు అందిస్తుందని ఈ అవకాశాన్ని అవసరమైన రైతులు వినియోగించుకోవాలని వ్యవసాయ పనిముట్ల కోసం క్లస్టర్ రైతు వేదిక లో దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ తెలిపారు.అందుబాటులో బ్యాటిరి స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, ట్రాక్టర్ పని ముట్లు, స్ట్రా బేలర్ కావలిసిన రైతులు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని తెలిపారు.ఎస్ సి, ఎస్ టి రైతులకు అదేవిదంగా జనరల్ మహిళా రైతులకు 50% సబ్సిడీ,ఇతరులకు 40% సబ్సిడీ లభిస్తుందని తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31 చివరి తేది అని అన్నారు.పూర్తి వివరాలు కోసం సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు సంప్రదించగలరని అన్నారు.దరఖాస్తు ఫారం తో పాటు రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్ బుక్ ఇతర అవసరమైన పత్రాలు జత చేయాలని తెలిపారు.

## పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గటిక విజయ్ కుమార్

### అప్పలరావుపేట సంఘానికి అభినందన



**నెక్కొండ, అక్టోబర్ 27 (జనం సాక్షి )** నెక్కొండ మండల కేంద్రంలోనికుల సంఘాల ఏర్పాటు కావడం వెనుక విస్తృతమైన సామాజిక లక్ష్యం ఉందని, అది అన్ని కుల సంఘాల నాయకులు గ్రహించాలని పెరిక (పురగిరి క్షత్రియ) కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గటిక విజయ్ కుమార్ అన్నారు. బిసి, ఎస్సీ, ఎస్టీ కులాలకు చెందిన వారిలో సహజంగానే తక్కువ వారమనే ఆత్మన్యూనతా భావన ఉంటుందని, తమ రాత ఇంతే అనే నిర్లిప్త ధోరణి ఉంటుందని, అలాంటి వారిలో ఆత్మస్థైర్యం నింపి ముందుకు నడిపించాల్సిన బాధ్యత కుల సంఘాలపై ఉందన్నారు. ఏ కులం కూడా మరో కులం కన్నా తక్కువా కాదు, ఎక్కువా కాదు, అంతా సమానమే అనే సమభావన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. పెరిక కుల సంఘానికి కొత్తగా అధ్యక్షుడిగా ఎన్నికైన విజయ్ కుమార్ ను అప్పలరావు పేట పెరిక కుల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో విజయ్ కుమార్ మాట్లాడారు. ప్రతీ కులంలోని పేదలు, నిస్సహాయులను ఆ కులంలో ఎదిగిన వారు ఆదుకోగలిగితే, సమాజంలోని బలహీన వర్గాలన్నీ తప్పక వృద్ధిలోకి వస్తాయని స్పష్టం చేశారు. ఒక కులం మరో కులానికి పోటీ అనే భావనతో కాకుండా, ఒక కులం మరో కులానికి అండగా మారే వాతావరణం కల్పించాల్సిన బాధ్యత కూడా కుల సంఘాల నాయకులపై ఉంటుందని చెప్పారు. ప్రతీ కులంలో సామాజిక స్పృహ కలిగిన వారు, తమ కులంలోని ఇతరులకు చేయూత అందివ్వాలని, అప్పుడు అన్ని కులాల్లోని అందరు నిస్సహాయులకు అవసరమైన సాయం అందుతుందని, తద్వారా సమసమాజ నిర్మాణం సాధ్యమని చెప్పారు. రాష్ట్ర పెరిక సంఘం తమ కులంలోని పేదలు, నిస్సహాయుల కోసం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని చెప్పారు. హైదరాబాద్ లోని ఖైరతాబాద్ లో 50 సంవత్సరాల నుంచి పెరిక హాస్టల్ నిర్వహిస్తున్నామని, ప్రతీ ఏటా వంద మంది పేద పిల్లలకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తూ వారి ఉన్నతికి కృషి చేస్తున్నామని చెప్పారు. వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్ వచ్చి చదువుకోవడానికి బాలికలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, వేలాది రూపాయల ప్రైవేటు హాస్టల్ ఖర్చులు భరించ లేకపోతున్నారన్నారు. అందుకే త్వరలోనే ఎల్.బి. నగర్ లో పెరిక లేడీస్ హాస్టల్ కూడా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. పెరిక కులస్తులు నడిపే హాస్టళ్లలో 5 శాతం సీట్లను ఇతర వెనుకబడిన తరగతుల పిల్లలకు కేటాయిస్తున్నామని వెల్లడించారు. పెళ్లిళ్లు, విదేశాలకు వెళ్లేందుకు తగిన ఆర్థిక సాయం అందిస్తున్నామని, ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయే వారిని సంక్షేమ సమితి ద్వారా ఆదుకుంటున్నామని వివరించారు. కులస్తుల్లో అవసరమైన వారికి సాయం అందిస్తూనే, ఇతర కులస్తులతో కలిసి సామాజిక పరివర్తన కోసం పని చేస్తున్నామని చెప్పారు. పూర్తిగా కులస్తుల చందాలతోనే కోకాపేటలో పెరిక ఆత్మగౌరవ భవనం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. నెక్కొండ మండలం అప్పలరావు పేట గ్రామానికి చెందిన పెరిక సంఘం కూడా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నదని అభినందించారు. 30 లక్షల రూపాయల మూల నిధితో అవసరమైన వారికి ఆర్థిక చేయూత అందిస్తున్నారని, ఎవరైనా మరణిస్తే కుల సంఘం తరుపునే అంత్యక్రియలు చేస్తున్నారని, త్వరలోనే గ్రామంలో పెరిక భవన్ నిర్మించుకుని కార్యక్రమాలను విస్తరించుకోబోతున్నారని చెప్పారు. పెరిక కులస్తులు గ్రామంలోని మిగతా కులాలన్నింటినీ కలుపుకుని పోతూ, ప్రజాప్రతినిధులుగా ఎన్నిక అవుతున్నారని, గ్రామాభివృద్ధికి పాటు పడుతున్నారని అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్డె సురేష్, సంఘం నిర్వాహకులు వడ్డే వెంకటేశ్వర్లు, బరుపాటి రాజు, వడ్డే మనోహర్, ముత్తినేని వెంకన్న 1, బందు జనార్ధన్, ముత్తినేని రాజు 1, వడ్డే రమేశ్, తిప్పని రమేశ్, తిప్పని సుభాష్, దోడ సతీష్, మురహరిశెట్టి కరుణాకర్, ముత్తినేని వెంకన్న 2,నలిమెల రవి, ముత్తినేని రాజు 2 తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఆన్లైన్ సేవలను సిఎస్సి సెంటర్లకు కేటాయించాలి

### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన జిల్లా విఎల్ఈ లు



**ములుగు బ్యూరో,అక్టోబర్27(జనం సాక్షి):**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలు ఆన్లైన్ సేవలను కామన్ సర్వీస్ సెంటర్లకు కేటాయించాలని కోరుతూ టిసి విడిఎస్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ పట్టణ స్థాయిలో ఉన్న సిఎస్సి సెంటర్లు గత 15 సంవత్సరాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన పలు సేవలను ప్రజలకు చేరవేస్తున్నాయని కొత్త సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు.సిఎస్సి సెంటర్ల ద్వారా స్వయం ఉపాధి పొందుతూ ప్రజలకు సమయానికి ఆన్లైన్ సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.రాష్ట్ర సంక్షేమ పథకాలను సిఎస్సి సెంటర్లకు కేటాయిస్తే ప్రజలకు మరింత చేరువ అయ్యే అవకాశం ఉంటుందని ప్రభుత్వ ఆశయాలు నెరవేరుతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో సిఎస్సి విఎల్ఈలు మిల్కురి యుగంధర్ , దొంగరి రాజేందర్,సముద్రాల ప్రభాకర్, చాపర్తి రాజు,అజ్మీరా వినోదులు తదితరులు పాల్గొన్నారు.

## పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలి ఏఐకేఎంఎస్ డిమాండ్

**బెల్లంపల్లి, అక్టోబర్ 27, (జనంసాక్షి)**

పత్తి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, వర్షాలకు నల్లబారిన పత్తిని కొనుగోలు చేయాలని ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో సోమవారం బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల తహసీల్దార్ శ్రీనివాస్ కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రత్నం తిరుపతి మాట్లాడుతూ రైతే రాజు అంటూ, రైతే దేశానికి వెన్నెముక అంటూనే రైతాంగం నడ్డి విరుస్తున్నారని అన్నారు. తుపాను కారణంగా కురుస్తున్న వర్షాలతో రైతు పండించిన పత్తి వర్షాల కారణంగా నల్లబారి పోయిందన్నారు. దీని సాకుగా చూసుకొని సీసీఐ సెంటర్లు పత్తి నల్ల మారతుందని, ఇందులో తేమ శాతం ఎక్కువ ఉందని కొనుగోలు సెంటర్లలో ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. అకాల వర్షాలతో పత్తి దిగుబడి సరిగ్గా రాక పంట నష్టపోయి, పెట్టిన పెట్టుబడి రాక రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారని,గిట్టుబాటు ధర వచ్చే విధంగా కొనుగోలు చేయాలని కోరారు. వర్షాల కారణంగా వరి ధాన్యం కింద పడిపోయి, వరి ధాన్యం తడిసి మొలికెత్తే పరిస్థితి ఉందని, ప్రభుత్వం స్పందించి కావాల్సిన మౌలిక సౌకర్యాలు కొనుగోలు సెంటర్లలో కల్పించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకులు దుగుట రెడ్డి, చంద్రయ్య, మల్లేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# లంబాడాలా ఎస్టీ హెూదాను రద్దు చేయాలి



**నూగూర్ వెంకటాపురం అక్టోబర్ 27(జనం సాక్షి):-** లంబాడాలకు ఎస్టీ హెూదా కల్పించడం వల్ల ఆదిమ తెగలకు చారిత్రాత్మక మైన అన్యాయం జరిగిందని తెలంగాణ ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ పూనెం శ్రీనివాస్ ఆరోపించారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించాలని కోరుతూ నవంబర్ 3 న ఏటూరునాగారం ఐటీడీ ఏ ముట్టడి కార్యక్రమం ఉందని చైర్మన్ పూనెం శ్రీనివాస్ తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమం లో భాగంగా వెంకటాపురం మండల కేంద్రం లోని కాఫెడ్ గ్రౌండ్ లో అన్ని సంఘాల ముఖ్య నాయకుల తో కొర్స నర్సింహా మూర్తి అధ్యక్షతన సమావేశం సోమవారం ఏర్పాటు చేసారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం వలస కులాలాలను ఆదిమ తెగల్లో అక్రమంగా కలపడం దుర్మార్గమైన చర్య అన్నారు. యాభై ఏళ్లుగా ఆదివాసీలు విద్యా ఉద్యోగాలు కోల్పోయి ఎంతో వెనకబాటు తనానికి గురైనట్టు ప్రజలకు తెలిపారు. ఏ మాత్రం ఆదిమ లక్షణాలు లేని వలస కులాలను ఎస్టీ జాబితాలో చేర్చడం పైన ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. లంబాడాలను ఎస్టీ జాబితా నుండి తొలిగించే అంతవరకు పోరాటం ఆపొద్దని అన్నారు. ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమానికి ప్రతి గూడెం తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జాక్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వట్టం ఉపేందర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఊకె రవి, జాక్ లీగల్ అడ్వైజర్ కంతి కుమార స్వామి, జాక్ రాష్ట్ర కో-కన్వీనర్ లు పూనెం రాంచందర్, ఏ ఎన్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వాసం నాగరాజు, జాక్ సలహాదారు కొర్స వెంకటేశ్వర్లు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చింత సమ్మయ్య, పర్శిక సతీష్, సోమరాజు, కబ్బాక శ్రవణ్, కుంజ మహేష్, నారాయణమ్మ, రామలక్ష్మి, ముర్రం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# జీవితంలో ఎదగడానికి పేదరికం అడ్డు కాదు

## బిడిఎల్ రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్ కళ్ళెపు సురేందర్




**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 27 (జనం సాక్షి)** జీవితంలో ఎదగడానికి పేదరికం అడ్డు కాదని బిడిఎల్ రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్ కళ్ళెపు సురేందర్ అన్నారు. దాతల నుంచి సేకరించిన డబ్బుతో కొనుగోలు చేసిన సైకిళ్లను సోమవారం నగరంలోని జెడ్ పి హెచ్ ఎస్ మామునూర్ క్యాంప్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిడిఎల్ రిటైర్డ్ అసిస్టెంట్ ఇంజనీర్ కళ్ళెపు సురేందర్ అద్భుతమైన, స్ఫూర్తిదాయకమైన ప్రసంగాన్ని పిల్లలకి అందించారు. పాఠశాలలో చదువుకున్నప్పటి పరిస్థితులు, వాటిని అధిగమించి ఎదిగిన తీరును, ఎనిమిది సార్లు బ్యాడ్మింటన్ నేషనల్స్ ఆడిన తీరునీ, వెయ్యికి పైగా టోర్నమెంట్లలో పాల్గొన్న విజయాలను అన్నింటిని పిల్లలకు పూసగుచ్చినట్టు వివరించారు. జీవితంలో ఎదగడానికి పేదరికం అడ్డు కాదని చెప్పారు. తానెంత దుర్భర పరిస్థితుల్లో ఉండి కూడా క్రీడల్లో రాణించి, కేంద్ర ప్రభుత్వ రక్షణ శాఖ ఆధ్వర్యంలో నడిచే బీడీఎల్ వంటి ఉన్నత శ్రేణి సంస్థలో పనిచేసి రిటైర్ అయిన తీరుని వివరించారు. దాతలు తోపుచర్ల రవీందర్ రెండు సైకిళ్ళు, బోగవెల్లి రాజగోపాల్ రావు ఒక సైకిల్, కళ్ళెపు సురేందర్ ఒక సైకిల్, బోగవెల్లి ప్రజ్ఞ ఒక సైకిల్ కోసం విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు, ఉపాధ్యాయులు గోవిందరావు, సంపత్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు పెండెం కట్టయ్య 28వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు



**నర్సంపేట అక్టోబర్ 27 (జనం సాక్షి)** స్వాతంత్ర్య సమరయోధుడు నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం చివరి శ్వాస వరకు అహర్నిశలు పోరాడిన నేత పెండెం కట్టయ్య అని కాంగ్రెస్ పార్టీ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి సోమవారం అన్నారు. ఆయన మాట్లాడుతూ 28వ వర్ధంతి సందర్భంగా నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని రాజేందర్ . ఆధ్వర్యంలో విగ్రహం వద్ద పెండెం కట్టయ్య మనుమడు టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ . కలిసి పూలమాల వేసి నివాళి అర్పించిన నట్లు ఆయన పేర్కొన్నారు ప్రాంతంలో అనేక సందర్భాలల్లో కమ్యూనిస్టులతో ఎన్నో పోరాటాలు చేసి నర్సంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఉనికిని చాటిన గొప్ప వ్యక్తి నాయకుడు అని పార్టీ బలోపేతానికి వారు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు ఈ ప్రాంత అభివృద్ధికి ఎన్నో సేవలనుఅందించారని ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల సాంబయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్లు మాదాసి రవి, పంబి వంశీకృష్ణ, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కాంపెల్లి విజేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొల్లూరి మధుకర్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కాట ప్రభాకర్, ముత్తినేని వెంకన్న, మాజీ సర్పంచ్ చిలువేరు రజినీభారతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆడెపు రమాదేవి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, గద్ద జ్యోతి, బాణాల ప్రసన్న, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫీక్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంత రంజిత్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్సు సాంబయ్య, కాట రఘు, నాడెం నాగేశ్వర్లు, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, అప్పాల శ్రీకాంత్, కొప్పు అశోక్, శంకరబత్తుల శివ, మేరుగు కిరణ్, మైదం రాకేష్, ముత్యాల వీరస్వామి, నాగేల్లి సారంగం గౌడ్, కొర్ర రాహుల్, ఇస్రాం కుమార్, కొమ్ము వినయ్, గద్ద అఖిల్, దేశి సాయి పటేల్, గద్ద సంజీవ, మేడి రంజిత్, వేల్పుల కృష్ణ, గద్ద వెంకటేశ్వర్లు, భూక్య గణేష్, మచ్చకంటి మనోజ్ కుమార్, ఆనంద్, సాత్విక్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలి

## అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** ప్రజావాణిలో వచ్చిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుండి మొత్తం 36 దరఖాస్తులు స్వీకరించామని, వాటిని సంబంధిత శాఖాధికారులకు తక్షణ పరిష్కారానికి ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారం కావాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. అధికారులు ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకోవాలని, తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కకు రుణపడి ఉంటాం : గుమ్మడి సోమయ్య

**మంగపేట అక్టోబర్ 27(జనంసాక్షి)**

రాష్ట్రపంచాయితీ రాజ్, గ్రామీణ నీటిపారుదల శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతోనే మండలంలోని అన్ని గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అద్యక్షుడు గుమ్మడి సోమయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు మైల జయరాంరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక విలేకరులతో వారు మాట్లాడుతూ మండలంలోని కమలాపురం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం కోసం అత్యధికంగా 1కోటి 5 లక్షలు విడుదల చేశారని అదే విధంగా మండలంలోని బోరు నర్సాపురం, కత్తిగూడెం, పాత మల్లూరు, మంగపేట, నర్సింహాసాగర్, రాజుపేట, రామచంద్రునిపేట, రమణక్కపేట, వాడగూడెం గ్రామాలకు కలిపి సుమారు రూ 4 కోట్ల 90 లక్షల రూపాయల నిధులను కేటాయించడం హర్షణీయమని వారు అన్నారు. గ్రామాల అభివృద్ధిలో భాగంగా నిధులు మంజూరు చేసిందుకు మంత్రి సీతక్కకు రుణపడి ఉంటామని అన్నారు. ఇలాగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేస్తుండగా వారికి ఎల్లప్పుడూ మేము అండగా ఉంటూ, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతామని హామీ ఇచ్చారు. గత 10 ఏండ్లుగా నియోజక వర్గంలో అభివృద్ధి లేక అన్ని గ్రామాలలోని అంతర్గత రోడ్లు అద్వాన్నంగా మారాయని అన్నారు. మండల అభివృద్ధికోసం గతంలో ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ 2 కోట్ల 90 లక్షల రూపాయలను కేటాయించి గ్రామాలలో అభివృద్ధి చేసిన ఘనత మంత్రి సీతక్కదే అన్నారు. నియోజక వర్గంలోని మంగపేట మండలంపై మంత్రి సీతక్క ప్రత్యేక ధృష్టిని సారించి అధిక నిధులను విడుదల చేసినందుకు మంత్రి సీతక్కకు ధన్యవాదాలు తెలిపారు.

# పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లలను విడుదల చేయాలని రాస్తారోకో..ఏబీవీపీ




**నిర్మల్ టౌన్, అక్టోబర్27, (జనం సాక్షి)** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నిర్మల్ జిల్లా మహిషా శాఖ ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ స్టాచు వద్ద ధర్నా నిర్వహించారు. ఏబీవీపీ నిర్మల్ జిల్లా కన్వీనర్ మూడపెల్లి దినేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8900 కోట్ల స్కాలర్షిప్ పెండింగ్లో ఉన్నాయని, గత తొమ్మిది సంవత్సరాలైన ఈ స్కాలర్షిప్లను విడుదల చేయడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి దాదాపు 3 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా విడుదల చేయాలేని పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో కనబడుతుందని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం లేని ఎడల ఎంత పెద్ద ఉద్యమాన్నీ పెద్ద ఎత్తున చేస్తామని. హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఇందూరు విభాగ్ కన్వీనర్ గంగా ప్రసాద్, నగర హాస్టల్స్ కన్వీనర్ సంతోష్, గంగారెడ్డి, ఓంకార్, ప్రకాష్, యోగేష్, శ్రీధర్, ముత్యం, తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదు : కుంజా సూర్య

- **నిబంధనలు పాటించని ఇసుక ర్యాంపుల పై ఉక్కుపాదం మోపాలి....**
- **సంబంధిత అధికారులు నిద్ర పోతున్నారా..? లేక ఒప్పందాలు చేసుకున్నారా..?**
- **జిల్లాలో ప్రజలు అసౌకర్యాలకు గురైతే ఉపేక్షించేది లేదు..!**
- **అవసరమైతే ఇసుక ర్యాంపులను అడ్డుకొని నిలిపివేస్తాం...!**
- **అధికారులు, ర్యాంపు నిర్వాహకులు వైఖరి మార్చుకోకుంటే చర్యలు తప్పవు...**



**మంగపేట అక్టోబర్ 27(జనంసాక్షి) :** ఇసుక ర్యాంపు నిర్వాహకులు జాతీయ రహదారులపై ఇష్టానుసారంగా తమకు నచ్చినట్లు వ్యవహరిస్తూ ప్రజలకు ఇబ్బందులకు గురి చేస్తున్న ప్రభుత్వం విధించిన నిభందనలు పాటించని ఇసుక ర్యాంపులపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రాష్ట్ర కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు కుంజా సూర్య సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఇటీవలకాలంలో ములుగు జిల్లాలోని మంగపేట మండలంలో కొన్ని ఇసుక ర్యాంపుల్లో నిర్వాహకులు నిభందనలు ఉల్లంగించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ ఎక్కడపడితే అక్క రోడ్లపై లారీలను నిలుపుతూ ప్రజలకు ఇబ్బందికర పరిస్థితులను కలిగిస్తున్నారని, దీనివలన తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఎంతో మంది గాయపడి, ప్రాణాలు కోల్పోయిన సందర్భాలు అనేకం ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మీ మీ లాభార్జన కోసం ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తు ప్రభుత్వానికి చెడ్డ పేరు తెస్తున్నారు అని మండిపడ్డారు. అనుమతికి మించి ఎక్కువ లారీలను తెచ్చి అక్రమాలకు తెరలేపుతున్నారని నిత్యం ప్రచార మాధ్యమాల్లో, వివిధ దినపత్రికలలో వార్తలు ప్రచురితమవుతున్నా కూడా జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు ఏం చేస్తున్నారు అని నిద్ర పోతున్నారా.. లేదా ర్యాంపు నిర్వాహకులతో ఒప్పందాలు చేసుకున్నారా..? అని మండిపడ్డారు. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని సంబంధిత ఇసుక ర్యాంపు నిర్వాహకులకు, సంబంధిత అధికారులకు తెలిపి వైఖరి మార్చుకోవాలని హెచ్చరించినా మార్పు రావడం లేదని వారు అసహనం వ్యక్తపరిచారు. ఇక మీద నుండి నిర్వాహకులు, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రజలకు ఇబ్బందులను కలిగిస్తే ఎంతటి వారైనా సరే ఇక ఉపేక్షించేది లేదని వారన్నారు. రోజుకు ఎన్ని లారీల పర్మిషన్ ఉంది, మీరు ఎన్ని లారీలకు ఇస్తున్నారు, ఇవ్వాల్సిన వాటికంటే ఎక్కువ లోడింగ్ జరుగుతుందా, ఎందుకు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది, ఇంత జరిగి ప్రభుత్వానికి ప్రజల్లో చెడ్డపేరు వస్తుంటే మీరు ఏం చేస్తున్నారు అని అధికారుల వైఖరిపై మండిపడ్డారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఇసుక ర్యాంపులలో పర్యటించి సమస్యలకు పరిష్కారం చూపండి లేదంటే ఇది ఇలానే కొనసాగితే నిబంధనలు పాటించని ఇసుక ర్యాంపులలో యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇసుక ర్యాంపులను ధిగ్బంధం చేసి ధర్నాలు చేస్తామని, రోడ్డు పై పార్కింగ్ చేస్తూ ఒక్క లారీ కనిపించినా సహించేది లేదని హెచ్చరించారు. ఇకపై ఇసుక ర్యాంపుల వల్ల జిల్లా ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా సహించేదిలేదని జిల్లాలో ఇసుక ర్యాంపులు లేకుండా అడ్డుకుంటామని తీవ్రస్థాయిలో సూర్య మండిపడ్డారు.

## 57 మద్యం దుకాణాలకు ముగిసిన లక్కీడ్రా

వచ్చిన షాపు నెంబర్ 40 కి లక్కిడ్రా ద్వారా 46 నెంబర్ ఎంపికైనట్లు తెలిపారు. మిగతావి కూడా దరఖాస్తుదారులకు నెంబర్లు కేటాయించి, లక్కి డ్రా కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు పటిష్ట బందోబస్తునిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఈఎస్ఎస్ శ్రీనివాస్, డీఎస్పీ సంపత్ రావు, ట్రైని డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసు అధికారులు, దరఖాస్తు దారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి వినతులను త్వరగా పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమంలో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి 112 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్వో వై.వి. గణేష్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, జిల్లా అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థిని ఎంపిక

**పర్వతగిరి అక్టోబర్ 27 (జనం సాక్షి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఆర్డీఎఫ్ వనిత అచ్యుత పాయి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బైపిసి మొదటి సంవత్సరం చదువుతున్న గుగులోత్ వెన్నెల జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు.అండర్-19 స్టేట్ మీట్లో భాగంగా వరంగల్ జిల్లా జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో వెన్నెల అద్భుత ప్రతిభ ప్రదర్శించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. అనంతరం సంగారెడ్డి జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో అసాధారణ ప్రతిభ కనబరచి, జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు అర్హత సాధించిందని ప్రిన్సిపల్ జనార్ధన్ తెలిపారు.

## నిధుల దుర్వినియోగంపై ఎంక్వయిరీ చేయాలి

**శాయంపేట, అక్టోబర్ 27 (జనం సాక్షి) :** శాయంపేట మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో నిధుల దుర్వినియోగం జరిగిందని, హనుమకొండజిల్లా కలెక్టర్ కి, చేనేత జౌళి శాఖ ఆర్ డీకి వినతి పత్రం అందజేశామని చేనేత కార్మికులు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ శాయంపేట మండలం చేనేత సహకార సంఘంలో స్థిరాస్తుల ద్వారా వచ్చిన ఆదాయం, లోన్ల ద్వారా వచ్చిన నిధులు, వివిధ రకాల అధికారులు, నాయకులు నుండి వచ్చిన నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు.వెంటనే అధికారులు స్పందించి శాయంపేట చేనేత సహకార సంఘం లో జరిగిన అవినీతిపై ఎంక్వయిరీ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అశోక్, పూల ఐలుమల్లు, గడ్డం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులు ప్రారంభించిన మంత్రి సురేఖ



**వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 27 (జనం సాక్షి):** వరంగల్ నగరంలోని 12వ డివిజన్ దేశాయి పేట లో గల నెహ్రూ మెమోరియల్ స్కూల్ నుండి టౌన్ షిప్ సమీపం లో కాకతీయ కెనాల్ వరకు బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయం తో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, రాష్ట్ర పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ శంకుస్థాపన చేశారు. సోమవారం బల్దియా పరిధిలోని, 13 వ డివిజన్ పరిధి లోని గణేష్ నగర్ ప్రాంతం లో బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.99 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న అంతర్గత సి సి రోడ్డు పనులు,ఎం హెచ్ నగర్ లో సి- బిట్ తో పాటు డివిజన్ లో దెబ్బతిన్న రోడ్డు నిర్మాణ పనులు, శ్రీనివాస్ కాలనీ లో నిర్మించ తలపెట్టిన యూ జీ డి, సి సి రోడ్డు పనులు,గణేష్ నగర్ లో అంతర్గత,ఇతర లేన్ పనులు,సి సి రోడ్డు పనులతో పాటు, 22 వ డివిజన్ కొత్తవాడ ప్రాంతం లో బల్దియా జనరల్ ఫండ్ నిధులు రూ.50 లక్షల అంచనా వ్యయం తో అలంకృత బ్యూటీ పార్లర్ నుండి హేయ్ బ్యూటీ పార్లర్ వరకు, తోట మైదానం కౌసర్ చికెన్ సెంటర్ నుండి మనీ కర హోమ్ ఫుడ్ వరకు నిర్మించ తలపెట్టిన సిసి రోడ్లు డ్రైన్ (ఇరువైపుల) నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండ సురేఖ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ కార్పొరేటర్లు కావే టి కవిత, సురేష్ జోషి, బస్వరాజు కుమార స్వామి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన వెంకట శివానంద్



**చెన్నారావుపేట, అక్టోబర్ 27 (జనం సాక్షి):** చెన్నారావుపేట మండలం నూతన ఎంపీడీవో గా వెంకట శివానంద్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపీడీవో గా పనిచేసిన ప్రస్తుత ఉపాధి హామీ ఎపిడి నల్ల శ్రీవాణి నుండి బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవోను మండల ప్రజా పరిషత్ ఉద్యోగులు, సిబ్బంది, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ సూపరిండెంట్ ఆయేషా పర్వీన్, జూనియర్ అసిస్టెంట్ లు అనిల్ కుమార్, షాదాబ్, హౌసింగ్ ఏఈ భవ్య, టైపిస్టు రజిత, పంచాయతీ కార్యదర్శులు గోడిశాల వికాస్ గౌడ్, శ్యామ్, శ్రీనాద్ నిట్టు, చేరాలు, మహేష్, ప్రమీల, అనిత, మమత, తదితరులు పాల్గొన్నారు.



## సీసీల వేధింపులు ఆరికట్టాలి

**జిల్లా ఉన్నతాధికారి సమగ్ర విచారణ జరిపి వారిని వెంటనే సస్పెండ్ చేయాలి.**

**చిట్యాల, అక్టోబర్ 27( జనం సాక్షి) :** మండలంలోని శ్రీ మహాలక్ష్మి మహిళసంఘంలో వివో ఏలుగా విధులు నిర్వహిస్తున్న 36 వివో లను మానసిక వేధింపులకు గురి చేస్తున్న సీసీల వేధింపులను అరికట్టాలని వివో ఏ ల మండల అధ్యక్షురాలు కొమురవెల్లి రజిత అన్నారు. ఈ మేరకు సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయం, ప్రజావాణి లో వినతి పత్రం అందజేశారు. కాగా సీపీఐ ఎంఎల్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారెపల్లి మల్లేష్ పాల్గొని వివో ఏలపై జరుగుతున్న వేధింపులను అరికట్టాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వారిని కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. తక్షణమే సీసీలపైచర్య తీసుకొని వెంటనే వారిని సస్పెండ్ చేసి, వివో ఏ లకు న్యాయం చేయాలని, అలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డిఆర్డిఓ పిడి లపై తక్షణమే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ భూపాలపల్లి మండల కార్యదర్శి బుర్రి కుమారస్వామి, వివోఏల,మండల అధ్యక్షురాలు కొమురవెల్లి రజిత, కార్యదర్శి కోడూరి ఓంకార్, కోశాధికారి రామ్, కోమలత, సహాయ కార్యదర్శి కొత్తూరి సాలన్న, గౌరవ అధ్యక్షురాలు రుక్మాబాయి, జ్యోతి, మమత ,సుగుణ, శ్వేత ,రాజేశ్వరి, కృష్ణవేణి, రజిత ,సంధ్య, స్రవంతి, సల్పాల రమేష్ ,రామస్వామి, శ్యాము తదితరులు పాల్గొన్నారు..

## పారదర్శకంగా మద్యం దుకాణాల టెండర్ లక్కీడ్రా నిర్వహణ

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్..**



**మహబూబాబాద్ ప్రతి నిధి, అక్టోబర్ 27 (జనంసాక్షి):** మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించామని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏ.బి వేడుకల మందిరంలో సోమవారం జరిగిన ఏ4 మద్యం దుకాణాల టెండర్ లక్కీ డ్రా కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 61 మద్యం దుకాణాలు ఉన్నాయని, వాటి టెండర్ల కోసం సెప్టెంబర్ 26న నోటిఫికేషన్ జారీ చేసి, దరఖాస్తులను అక్టోబర్ 23 వరకు స్వీకరించామని చెప్పారు. మొత్తం 1,800 దరఖాస్తులు అందాయని వెల్లడించారు. కొత్త లైసెన్సులు డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్, జిల్లా ఎక్సైజ్ అధికారి కిరణ్ కుమార్, ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, నాగేశ్వర్ రావు, బిక్షపతి, అశోక్, అలాగే ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టింబర్ డిపో ప్రారంభం



**ఆదిలాబాద్ ప్రతినిది. (జనంసాక్షి):** జిల్లా కేంద్రం విద్యానగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఓ ప్రైవేటు టింబర్ డిపోను విద్యానగర్ వార్డు తాజా మాజీ కౌన్సిలర్, బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కలాల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఆయన వెంట సిపిఎం నాయకులు బండి దత్తాద్రి తదితరులు పాల్గొన్నారు. ఈ మేరకు శ్రీనివాస్ షాపు నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.